
# నిజం చెప్తుతాం
Nijam Cheputham
తెలుగు దినపత్రిక

సూర్యాపేట | శనివారం,ఆగస్టు29,2026 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 6 | సంచిక:4 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## అంబటి రాంబాబుకు అస్వస్థత

వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు అస్వస్థతకు గురయ్యారు. దీంతో ఆయన్ను హుటాహుటిన హైదరాబాద్‌లోని అపోలో ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. వైద్యులు ఆయనకు అవసరమైన పరీక్షలు నిర్వహించి, స్టెంట్ అమర్చారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వైద్యులు స్పష్టం చేశారు.

## అంగన్‌వాడీ ఉద్యోగాల జాతర

### ఇంటర్ అర్హతతో 15,982 పోస్టుల భర్తీ

- సెప్టెంబర్ నాటికి నియామకాలు పూర్తి చేయాలని ప్రభుత్వ ఆదేశం
- ఇంటర్ పాసైన వారు అర్హులు, ఇంటర్వ్యూ ద్వారా అభ్యర్థుల ఎంపిక




- ఎంపికలో ఇంటర్ మార్కులకు 70 శాతం వెయిటేజీ
- రెండు జోన్ల పరిధిలో టీచర్లు, ఆయాల పోస్టుల భర్తీ

**హైదరాబాద్,ఆగస్టు28,(నిజం చెప్తుతాం)**

తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని నిరుద్యోగులకు శుభవార్త చెప్పింది. రాష్ట్రవ్యాప్తంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో ఖాళీగా ఉన్న భారీ సంఖ్యలో పోస్టులను భర్తీ చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు మొత్తం 15,982 పోస్టులను సెప్టెంబర్ నెలలోగా భర్తీ చేయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం, ఈ నియామకాలు జిల్లా స్థాయిలో జరగనున్నాయి. మొత్తం ఖాళీలలో జోన్-1 పరిధిలో 1,853 టీచర్ పోస్టులు, 7,737 ఆయా పోస్టులు ఉన్నాయి. జోన్-2 పరిధిలో 1,247 టీచర్ పోస్టులు, 5,145 ఆయా పోస్టులను భర్తీ చేయనున్నారు. ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు ఇంటర్మీడియట్ (ఇంటర్) ఉత్తీర్ణులై ఉండాలని ప్రభుత్వం స్పష్టం చేసింది.అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ ఇంటర్వ్యూ ద్వారా జరగనుంది. ఎంపికలో భాగంగా అభ్యర్థుల ఇంటర్మీడియట్‌లో సాధించిన మార్కులకు 70 శాతం వెయిటేజీ ఇవ్వనున్నారు. ఇంటర్వ్యూకు 10 శాతం మార్కులు కేటాయించారు. అలాగే, ప్రత్యేక కేటగిరీల కింద వితంతువులకు 5 శాతం, అనాథలకు 10 శాతం, దివ్యాంగులకు 5 శాతం చొప్పున వెయిటేజీ కల్పించనున్నారు. ఈ నియామక ప్రక్రియను వేగవంతం చేసి, సెప్టెంబర్ నాటికి పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్దేశించింది. ఈ నిర్ణయంతో వేలాది మంది నిరుద్యోగ మహిళలకు ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.




## ముఖ్యమంత్రికి రాఖీ కట్టిన కొండా సురేఖ, సీతక్క

- రేవంత్ రెడ్డిపై కొండా సురేఖ కుమార్తె వ్యాఖ్యలతో తీవ్ర వివాదం
- కొండా సురేఖపై వేటు వేస్తారంటూ జోరుగా ప్రచారం
- రాఖీ పండుగ సందర్భంగా రేవంత్ నివాసానికి వెళ్లిన కొండా సురేఖ

**హైదరాబాద్,ఆగస్టు28,(నిజం చెప్తుతాం)**

రక్షా బంధన్ సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసంలో పండుగ వాతావరణం నెలకొంది. మంత్రులు కొండా సురేఖ, సీతక్క కలిసి సీఎం నివాసానికి వెళ్లి ఆయనకు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యంగా, ఇటీవల పరకాల నియోజకవర్గం కేంద్రంగా చెలరేగిన తీవ్ర రాజకీయ వివాదం, కుమార్తె సుస్మిత వ్యాఖ్యల దుమారం తర్వాత మంత్రి కొండా సురేఖ నేరుగా ముఖ్యమంత్రి నివాసానికి వెళ్లడం రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ వివాదానికి ప్రధాన కారణం ములుగు, పరకాల ప్రాంతాల్లో ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్న అధికారిక కార్యక్రమాలకు వరంగల్ జిల్లాకు చెందిన మంత్రి కొండా సురేఖ హాజరుకాకపోవడమే. స్థానిక పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డితో సురేఖ వర్గానికి తీవ్ర విభేదాలు ఉన్నాయి. వచ్చే ఎన్నికల్లో రేవూరిని భారీ మెజార్టీతో గెలిపించాలని సీఎం కోరడంతో, ఆయనకే మళ్లీ టికెట్ అనే సంకేతాలు వెళ్లాయి. దీనిపై ఆగ్రహం వ్యక్తం చేసిన కొండా సురేఖ కుమార్తె సుస్మిత గీసుకొండలో ప్రత్యేక సభ పెట్టి సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే రేవూరిలపై తీవ్రస్థాయిలో విమర్శలు చేయడంతో పాటు రాబోయే ఎన్నికల్లో తాను పరకాల నుంచే పోటీ చేస్తానని ప్రకటించారు.



## నేపాల్ వరద బీభత్సం

- నేపాల్‌ను ముంచెత్తిన భారీ వరదలు
- ప్రవాహానికి చెక్కుచెదరకుండా నిలిచిన ఓ భవనం

**ఇంటర్నెట్ న్యూస్,ఆగస్టు28**

నేపాల్‌ను ఇటీవల ముంచెత్తిన ఆకస్మిక వరదలు తీవ్ర బీభత్సం సృష్టించాయి. ఈ జల ప్రళయంలో భారీ ట్రక్కులు, వందలాది ఇళ్లు పేకమేడల్లా కొట్టుకుపోయాయి. అయితే, ఇంతటి విధ్వంసం మధ్య ఒకే భవనం మాత్రం వరద ప్రవాహాన్ని తట్టుకుని చెక్కుచెదరకుండా నిలబడటం అందరినీ విస్మయానికి గురిచేస్తోంది. ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.




## నియోజకవర్గాల విజన్ ప్లాన్

- ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులతో చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్

**అమరావతి,ఆగస్టు28,(నిజం చెప్తుతాం)**

రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలపడం, పేదరిక రహిత సమాజాన్ని నిర్మించడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న 'స్వర్ణ నియోజకవర్గం విజన్ యాక్షన్ ప్లాన్' పనితీరుకు ప్రామాణికంగా నిలుస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ ప్రణాళిక అమలులో ప్రజాప్రతినిధులు, అధికారులు కీలక పాత్ర పోషించాలని, ప్రజల భాగస్వామ్యంతోనే అద్భుత ఫలితాలు సాధించగలమని ఆయన దిశానిర్దేశం చేశారు. శుక్రవారం తన క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గాల విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్లపై ముఖ్యమంత్రి ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు.

## బస్సుల్లో ఇకపై 'సెల్ఫ్ టికెటింగ్'

- టీఎస్ఆర్టీసీ నాన్‌స్టాప్ బస్సుల్లో 'సెల్ఫ్ టికెటింగ్' విధానం
- క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి ఆన్‌లైన్‌లో టికెట్ కొనుగోలు
- నల్గొండ-హైదరాబాద్ మార్గంలో ప్రయోగాత్మకంగా ప్రారంభం
- చిల్లర సమస్యకు పరిష్కారం, ప్రయాణ సమయం ఆదా





**హైదరాబాద్,ఆగస్టు28,(నిజం చెప్తుతాం)**

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీఎస్ఆర్టీసీ) ప్రయాణికుల సౌకర్యార్థం మరో కీలక నిర్ణయం తీసుకుంది. నాన్‌స్టాప్ బస్సు సర్వీసుల్లో 'సెల్ఫ్ టికెటింగ్' విధానాన్ని అందుబాటులోకి తీసుకురానుంది. బస్సు ఎక్కే ముందు టికెట్ కోసం వేచి చూసే అవసరం లేకుండా, ప్రయాణికులే స్వయంగా టికెట్ కొనుగోలు చేసేలా ఈ కొత్త విధానాన్ని రూపొందించింది. ఈ విధానంలో భాగంగా ప్రయాణికులు బస్సు ఎక్కే ముందు డోర్ వద్ద ఏర్పాటు చేసిన క్యూఆర్ కోడ్‌ను తమ స్మార్ట్‌ఫోన్‌తో స్కాన్ చేయాలి. అనంతరం తాము ఎక్కే, దిగే స్టాప్‌ల వివరాలను నమోదు చేసి, ఆన్‌లైన్‌లో డబ్బులు చెల్లించగానే టికెట్ జనరేట్ అవుతుంది. ఆ డిజిటల్ టికెట్‌ను డ్రైవర్‌కు చూపిస్తే సరిపోతుంది.

## శ్రీవారి దర్శనానికి భారీ నిరీక్షణ

- తిరుమలలో కొనసాగుతున్న భక్తుల రద్దీ
- సర్వదర్శనానికి సుమారు 20 గంటల సమయం



**తిరుమల ,ఆగస్టు28,(నిజం చెప్తుతాం)**

తిరుమల శ్రీవారి దర్శనార్థం భక్తులు భారీ సంఖ్యలో తరలివస్తున్నారు. దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుండి భక్తులు పోటెత్తడంతో తిరుమల కొండపై రద్దీ విపరీతంగా పెరిగింది. వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని అన్ని కంపార్ట్‌మెంట్లు నిండిపోవడంతో, భక్తులు వెలుపల ఉన్న క్యూలైన్లలో వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం, టైమ్‌స్లాట్ టోకెన్లు లేని సాధారణ భక్తులకు శ్రీవారి సర్వదర్శనం కోసం సుమారు 20 గంటల సమయం పడుతోంది.

## అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు

- అర్హులైన పేదలకు నిష్పక్షపాతంగా ఇందిరమ్మ ఇళ్లు
- జీహెచ్ఎంసీ పరిధిలో లాటరీ పద్ధతిలో లబ్ధిదారుల ఎంపిక
- మొదటి విడతలో 7,350 ఇళ్ల కేటాయింపు ప్రక్రియ



**హైదరాబాద్,ఆగస్టు28,(నిజం చెప్తుతాం)**

తెలంగాణ రాష్ట్రంలోని అర్హులైన పేదలందరికీ ఎటువంటి వివక్ష లేకుండా ఇందిరమ్మ ఇళ్లను కేటాయిస్తున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. జీహెచ్ఎంసీ పరిధిలో తొలి విడతలో భాగంగా 7,350 ఇళ్లను లాటరీ పద్ధతి ద్వారా అత్యంత పారదర్శకంగా లబ్ధిదారులకు అందజేస్తున్నామని ఆయన తెలిపారు. శుక్రవారం నాంపల్లి నియోజకవర్గంలో నిర్వహించిన లక్కీ డ్రా కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కులం, మతం, రాజకీయాలకు అతీతంగా కేవలం అర్హతనే ప్రామాణికంగా తీసుకుని ఇళ్ల పంపిణీ చేపడుతున్నామని వెల్లడించారు.




## హైదరాబాద్ వాసులకు అలర్ట్

- హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో 24 గంటల నీటి సరఫరా బంద్
- శనివారం ఉదయం 10 నుంచి ఆదివారం ఉదయం 10 వరకు అంతరాయం

**హైదరాబాద్,ఆగస్టు28,(నిజం చెప్తుతాం)**

హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డ్ నగరవాసులకు కీలక ప్రకటన విడుదల చేసింది. పైప్‌లైన్ జంక్షన్ పనుల కారణంగా నగరంలోని పలు ప్రాంతాల్లో 24 గంటల పాటు మంచినీటి సరఫరా నిలిచిపోనున్నట్లు వెల్లడించింది.

## వైద్య పరీక్షల పేరుతో ప్రభుత్వం పెద్ద డ్రామా

- సింగరేణి కార్మికుల సంక్షేమంపై ప్రభుత్వం అలసత్వం ప్రదర్శిస్తోందన్న కవిత
- అనారోగ్యంతో బాధపడుతున్న కార్మిక కుటుంబాలకు న్యాయం చేయడం లేదని మండిపాటు

**హైదరాబాద్,ఆగస్టు28,(నిజం చెప్తుతాం)**

కష్టపడి పనిచేసే సింగరేణి కార్మికుల సంక్షేమంపై కాంగ్రెస్ సర్కార్ తీవ్రమైన అలసత్వాన్ని ప్రదర్శిస్తోందని తెలంగాణ రక్షణ సేన వ్యవస్థాపకురాలు కల్వకుంట్ల కవిత తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మెడికల్ బోర్డు ప్రక్రియను ఒక పెద్ద మొక్కుబడి డ్రామాగా మార్చేసి, అనారోగ్యంతో ఉన్న కార్మికుల జీవితాలతో ఆడుకుంటున్నారని విమర్శించారు.వైద్య పరీక్షల పేరుతో ప్రభుత్వం పెద్ద ఎత్తున డ్రామా నడిపిందని కవిత ఆరోపించారు. దాదాపు 120 మంది కార్మికులను మెడికల్ బోర్డు ముందుకు రప్పించి, అందులో కేవలం 12 మందిని మాత్రమే 'అన్‌ఫిట్' అని తేల్చడం కాంగ్రెస్ ప్రభుత్వ దారుణమైన వైఖరికి, అన్యాయానికి స్పష్టమైన నిదర్శనమని మండిపడ్డారు.



## బీసీ, ఈబీసీ విద్యార్థులకు గుడ్‌న్యూస్

### విదేశీ చదువులకు తెలంగాణ సర్కార్ సాయం!




**హైదరాబాద్,ఆగస్టు28,(నిజం చెప్తుతాం)**

విదేశాల్లో ఉన్నత విద్య చదవాలనుకునే బీసీ, ఈబీసీ విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. 'మహాత్మా జ్యోతిబా పూలే ఓవర్సీస్ విద్యానిధి' పథకం కింద దరఖాస్తులు ఆహ్వానించింది. ఈ విడతలో 350 మంది విద్యార్థులను ఎంపిక చేయనుంది.మొత్తం 350 మందిలో 250 మంది బీసీ విద్యార్థులు ఉంటారు. మరో 100 మంది ఈబీసీ విద్యార్థులను ఎంపిక చేస్తారు. సెప్టెంబర్ 1 నుంచి 30 వరకు దరఖాస్తులు స్వీకరిస్తారు. అర్హులైన విద్యార్థులు నిర్ణీత గడువులోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. ఈ పథకానికి దరఖాస్తు చేసుకునే విద్యార్థులు గ్రాడ్యుయేషన్‌లో కనీసం 60 శాతం మార్కులు సాధించి ఉండాలి. విదేశీ విశ్వవిద్యాలయాల్లో నాణ్యమైన ఉన్నత విద్య అభ్యసించాలనుకునే పేద, మధ్యతరగతి బీసీ, ఈబీసీ విద్యార్థులకు ఈ పథకం ద్వారా ప్రభుత్వం ఆర్థిక సాయం అందించనుంది.

## యాదగిరిగుట్ట మండల వ్యాప్తంగా రక్షాబంధన్ వేడుకలు



యాదగిరిగుట్ట,ఆగష్టు28(నిజంచెపుతాం) యాదగిరిగుట్ట మండలవ్యాప్తంగా రక్షాబంధన్ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. రాఖీ పౌర్ణమిని పురస్కరించుకుని అక్కాచెల్లెళ్లు తమ అన్నదమ్ములకు రాఖీలు కట్టి ప్రేమానురాగాలను చాటుకున్నారు. సోదరులకు కుంకుమ బొట్టు పెట్టి, హారతులు ఇచ్చి రాఖీలు కట్టారు. అనంతరం మిఠాయిలు తినిపించి వారి క్షేమాన్ని ఆకాంక్షించారు.అన్నదమ్ములు సైతం అక్కాచెల్లెళ్లకు కానుకలు అందజేసి ఆప్యాయతను చాటుకున్నారు. దీంతో మండలంలోని పలు గ్రామాల్లో రాఖీ పండుగ సందడి నెలకొంది. అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలిచే రక్షాబంధన్‌ను కుటుంబ సభ్యులు ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు.

## కడపగండి తండా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోవర్ధన్ జన్మదిన వేడుకలు



సంస్థాన్ నారాయణపురం,ఆగస్టు29:(నిజం చెపుతాం):యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కడపగండి తండా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కరంటోత్ గోవర్ధన్ జన్మదిన వేడుకలు ఘనంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు,వివిధ గ్రామాల సర్పంచులు,కార్యకర్తలు,నిర్వహించారు.మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మేఘావత్ రెడ్యా నాయక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు,యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొని గోవర్ధన్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి గోవర్ధన్‌ను ఘనంగా సన్మానించి,శు భాకాంక్షలు అందజేశారు.ఈ కార్యక్రమంలో కడపగండి తండా సర్పంచ్ రాము నాయక్,గంగమూల సర్పంచ్ లచ్చు నాయక్, వాచ్యతండా సర్పంచ్ శోభ సుధాకర్ నాయక్, కడప గండి తండా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుచ్చా నాయక్, కడప గండి తండా ఆరవ వార్డ్ మెంబర్ నవీన్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గణేష్ నాయక్,కడప గండి తండా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు రాజు నాయక్,యూత్ కాంగ్రెస్ మండల ఉపాఅధ్యక్షుడు,మెరుగు గిరి ముదిరాజ్ ప్రధాన కార్యదర్శి కొండ నవీన్ యూత్ కాంగ్రెస్ నాయకులు కోల మహేష్.. పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు,యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు,పాల్గొన్నారు.

## చలో సెక్రటేరియట్ ముట్టడికి మాలలు తరలిరావాలి

**-కూచిమల్ల నాగేష్,మాల మహానాడు మండల అధ్యక్షులు**




వలిగొండ ఆగస్టు 28 (నిజం చెపుతాం)వలిగొండ మండల కేంద్రంలో మాల మహానాడు మండల అధ్యక్షులు కూచిమల్ల నాగేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశానికి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు పెరుమాండ్ల యాదగిరి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ మాలలకు జరుగుతున్న అన్యాయంపై పోరాటం చేయడానికి చలో సెక్రటేరియట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా మాల మహానాడు మండల అధ్యక్షులు కూచిమల్ల నాగేష్ మాట్లాడుతూ మాలలకు విద్య, ఉద్యోగ అవకాశాల్లో జరుగుతున్న అన్యాయాన్ని నివారించేందుకు రోస్టర్ విధానాన్ని సవరించాలని జాతీయ మాల మహానాడు పిలుపుమేరకు ఆగస్టు 31న నిర్వహించే చలో సెక్రటేరియట్ ముట్టడి కార్యక్రమానికి మండలంలోని ప్రతి గ్రామం నుండి మాల విద్యార్థులు, ఉద్యోగులు, మేధావులు పెద్ద సంఖ్యలో సెక్రటేరియట్ ముట్టడి కార్యక్రమానికి తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా నాయకులు రాపోలు పవన్ కుమార్, మండల ఉపాధ్యక్షులు పుర్మ అంజయ్య, సహాయ కార్యదర్శి కట్ట సురేష్, దాసరి లింగస్వామి, రాపోలు కృష్ణ, రాపోలు మూర్తి, రామలింగం, రాపోలు రమేష్, కేతం ఇంద్రరాజు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డికి రాఖీ కట్టిన సరిత తిరుపతయ్య





స్టేట్ బ్యూరో ఆగస్టు 28 (నిజం చెపుతాం)హైదరాబాద్ రాఖీ పౌర్ణమి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఏనుముల రేవంత్ రెడ్డికి తెలంగాణ రాష్ట్ర గొర్రెలు మరియు మేకల అభివృద్ధి సహకార సమైక్య చైర్‌పర్సన్ శ్రీమతి సరిత తిరుపతయ్య రాఖీ కట్టి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి రాఖీ కట్టి, అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలిచే రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ముఖ్యమంత్రి ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం కోసం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు మరింత విజయవంతం కావాలని కోరారు.అలాగే గ్రామీణ ప్రాంతాల అభివృద్ధితో పాటు పశుపోషకులు, గొర్రెలు, మేకల పెంపకందారుల సంక్షేమానికి ప్రభుత్వం మరింత ప్రాధాన్యత ఇవ్వాలని సరిత తిరుపతయ్య కోరారు.

## రాఖీ వేడుకల్లో విద్యార్థుల సందడి

**- మేరీ మదర్ ఆఫ్ హోప్ పాఠశాలలో ఘనంగా రాఖీ పండుగ వేడుకలు**



నాగారం ఆగస్టు 28. నిజం చెపుతాం ఫణిగిరిలోని మేరీ మదర్ ఆఫ్ హోప్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో రాఖీ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థినులు విద్యార్థులకు రాఖీలు కట్టి, సోదర సోదరీమణుల మధ్య ప్రేమానురాగాలు, ఆప్యాయతలకు రాఖీ పండుగ ప్రతీకగా నిలుస్తుందని వివరించారు.విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ రోజ్‌మేరీ మాట్లాడుతూ రాఖీ పండుగ సోదర సోదరీమణుల మధ్య ప్రేమ, పరస్పర రక్షణ, బాధ్యతలను గుర్తుచేసే పవిత్రమైన పండుగ అని తెలిపారు. విద్యార్థులు ప్రేమ, ఐక్యత, పరస్పర గౌరవంతో మెలగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గిరిజనుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది..





**-ప్రతి తండా అభివృద్ధే లక్ష్యం..**

**-గిరిజనుల ఆత్మగౌరవం, సంక్షేమానికి పెద్దపీట**

**-నియోజకవర్గస్థాయి గిరిజనుల ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి..**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఆగస్ట్ 28 (నిజం చెపుతాం)గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి, ఆత్మగౌరవం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి స్థాయిలో కట్టుబడి పనిచేస్తోందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.గిరిజనుల జీవితాల్లో శాశ్వతమైన మార్పు తీసుకురావడంతో పాటు ప్రతి తండాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.శుక్రవారం వనపర్తి నియోజకవర్గం పెద్దమందడి మండలం మంగంపల్లి గ్రామంలో నిర్వహించిన నియోజకవర్గస్థాయి గిరిజనుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై గిరిజనులతో ఆత్మీయంగా మాట్లాడారు.ఈ సందర్భంగా గిరిజనుల సమస్యలను అడిగి తెలుసుకోవడంతో పాటు ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు.గిరిజనులు మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీకి అండగా నిలుస్తున్నారని ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు.గిరిజనుల హక్కులు, సంక్షేమం, ఆత్మగౌరవం కోసం కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ముందుండి పోరాడిందని పేర్కొన్నారు.ప్రజల కోసం పనిచేసే ప్రతి ఒక్కరినీ కాంగ్రెస్ ప్రభుత్వం, పార్టీ నాయకత్వం గౌరవిస్తుందని అన్నారు.నియోజకవర్గంలోని ప్రతి తండాలో ఇల్లు లేని గిరిజన కుటుంబాలను గుర్తించి ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

## ఎమ్మెల్యే కు రాఖీ కట్టిన మహిళలు





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఆగస్ట్ 28 (నిజం చెపుతాం)రాఖీ కట్టిన మహిళలకు ఆప్యాయతగా చీరలు బహుకరించిన ఎమ్మెల్యే రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని వనపర్తి నియోజకవర్గంలో ఆత్మీయత, అన్నాచెల్లెళ్ల అనుబంధం వెల్లివిరిసింది.నియోజకవర్గ పరిధిలోని మహిళలు, మున్సిపల్ చైర్మన్లు, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు తదితరులు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి కి రాఖీలు కట్టి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా మహిళలు ఎమ్మెల్యే మేఘారెడ్డికి రాఖీ కట్టి తమ ఆప్యాయతను చాటుకున్నారు. రాఖీ కట్టిన ప్రతి మహిళను ఆయన ఆత్మీయంగా పలకరించి, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా తనకు రాఖీ కట్టిన మహిళలందరికీ చీరలను బహూకరించి తన సోదర ప్రేమను, ఆప్యాయతను పంచుకున్నారు.రాఖీ అనేది కేవలం ఒక దారం కాదని, అన్నాచెల్లెళ్ల మధ్య ప్రేమ, నమ్మకం, భరోసా, బాధ్యతలకు ప్రతీక అని ఎమ్మెల్యే మేఘారెడ్డి పేర్కొన్నారు. మహిళలు తనకు రాఖీ కట్టి చూపించిన ఆత్మీయతను ఎప్పటికీ మరచిపోలేనని, వారి ప్రేమాభిమానాలను గౌరవంగా స్వీకరిస్తున్నానని తెలిపారు.మీరు నన్ను అన్నగా భావించి రాఖీ కట్టారు.. ఇకపై నేను కూడా మిమ్మల్ని నా తోబుట్టువులుగా భావిస్తూ ఎల్లవేళలా మీకు అండగా ఉ ంటాను. మీకు ఏ కష్టం వచ్చినా, ఏ సమస్య ఎదురైనా సంకోచించకుండా నా దృష్టికి తీసుకురండి. మీ సమస్యల పరిష్కారానికి నా వంతు కృషి చేస్తాను" అని ఎమ్మెల్యే మేఘారెడ్డి భరోసా ఇచ్చారు.నియోజకవర్గంలోని ప్రతి మహిళకు తాను తోబుట్టువుగా, పెద్దన్నగా అండగా నిలుస్తానని ఆయన స్పష్టం చేశారు. మహిళల భద్రత, సంక్షేమం, గౌరవం, ఆత్మగౌరవానికి ప్రాధాన్యతనిస్తూ ప్రజాప్రతినిధిగా తన బాధ్యతను నిర్వర్తిస్తానని తెలిపారు.రాజకీయాలకు అతీతంగా ప్రజలతో కుటుంబసభ్యుడిగా మమేకమై, వారి సుఖదుఃఖాల్లో భాగస్వామిగా ఉండటమే తన లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. నియోజకవర్గంలోని మహిళలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, ప్రతి ఇంటి పెద్దన్నగా, ప్రతి కుటుంబానికి అండగా పనిచేస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ ఎమ్మెల్యే మేఘారెడ్డి తమతో ఆప్యాయంగా మెలుగుతూ, తమ సమస్యలను సొంత కుటుంబ సభ్యుల సమస్యలుగా భావించి పరిష్కరించేందుకు ముందుండటం సంతోషంగా ఉందని తెలిపారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా ఎమ్మెల్యే తమకు చీరలు బహూకరించడం మరింత ఆత్మీయతను కలిగించిందని పేర్కొన్నారు.రాఖీ పౌర్ణమి సందర్భంగా అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా సాగిన ఈ కార్యక్రమం వనపర్తి నియోజకవర్గంలో ఆత్మీయతను, అనుబంధాన్ని చాటిచెప్పింది.

## ఘనంగా రాఖీ పౌర్ణమి బోనాల వేడుకలు..





**అమ్మవారికి బోనాలు సమర్పించిన కౌన్సిలర్ అభ్యర్థి ద్యారపోగు వెంకటేష్**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఆగస్ట్ 18 (నిజం చెపుతాం) రాఖీ పౌర్ణమి సందర్భంగా వనపర్తి పట్టణంలోని 21వ వార్డు దళితవాడలో రాఖీ పౌర్ణమి బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. 21వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి, వనపర్తి జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ద్యారపోగు వెంకటేష్ కుటుంబ సభ్యులతో కలిసి కర్రెమ్మ గుడి వద్ద కర్రెమ్మ పోచమ్మ అమ్మవారికి బోనాలు సమర్పించారు.ఈ సందర్భంగా 21వ వార్డు దళితవాడ, ఇందిరా కాలనీ, గాంధీనగర్ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, వార్డు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ప్రత్యేకంగా ప్రార్థించారు.అనంతరం రాఖీ పౌర్ణమి సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి వేడుకలు నిర్వహించారు. అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా రాఖీ పండుగను ప్రతి ఒక్కరూ ఆనందంగా జరుపుకోవాలని వెంకటేష్ ఆకాంక్షించారు.ఈ సందర్భంగా 21వ వార్డు దళితవాడ ప్రజలకు రాఖీ పౌర్ణమి బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రమాదకరంగా కంకర టిప్పర్ల రవాణా.. పట్టించుకోని అధికారులు?






**అధిక లోడుతో కంకర రవాణా.. భద్రతా ప్రమాణాలకు తూట్లు**

**వెనుక వాహనాలపై పడుతున్న కంకర రాళ్లు.. ప్రమాదాలకు దారితీస్తున్న వైనం**

**స్పీడ్ బ్రేకర్ల వద్ద మరింత ముప్పు.. చర్యలు తీసుకోవాలని ప్రజల డిమాండ్**

హుజూర్‌నగర్, ఆగస్టు 28 (నిజం చెపుతాం న్యూస్):హుజూర్‌నగర్--కోదాడ పరిసర ప్రాంతాల్లో కంకర టిప్పర్ల రవాణా వాహనదారులకు ప్రమాదకరంగా మారుతోందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధిక లోడుతో కంకరను తరలిస్తున్న కొన్ని టిప్పర్లు సరైన భద్రతా ప్రమాణాలు పాటించకుండా రహదారులపై తిరుగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.టిప్పర్ల బాడీ పరిమితికి మించి కంకరను ఎత్తుగా లోడ్ చేసి రవాణా చేస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు. రవాణా సమయంలో కంకర రాళ్లు రహదారిపై పడటంతో పాటు, వెనుక నుంచి వచ్చే వాహనాలపై కూడా పడుతున్నాయని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.టిప్పర్ల వెనుక ప్రయాణించాలంటే వాహనదారుల్లో భయాందోళన నెలకొంది. ముఖ్యంగా ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే వారికి కంకర రాయి తగిలితే వాహనం అదుపుతప్పి ప్రమాదం జరిగే అవకాశం ఉందని ప్రజలు అంటున్నారు.

## స్పీడ్ బ్రేకర్ల వద్ద మరింత ముప్పు

టిప్పర్లు స్పీడ్ బ్రేకర్లను దాటే సమయంలో అధికంగా లోడ్ చేసిన కంకర రాళ్లు రోడ్డుపైకి జారిపడుతున్నాయని వాహనదారులు చెబుతున్నారు. రోడ్డుపై పడిన రాళ్లు అలాగే ఉ ండిపోవడంతో వాటిపై నుంచి వెళ్లే ద్విచక్ర వాహనాలు స్కిడ్ అయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## నిబంధనలు అమలు చేసేదెప్పుడు?

కంకర టిప్పర్లను సంబంధిత అధికారులు క్షుణ్ణంగా తనిఖీ చేసి అధిక లోడును నియంత్రించాలని ప్రజలు కోరుతున్నారు. కంకర రవాణా సమయంలో తగిన కవర్లు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవడంతో పాటు, వాహనాల సామర్థ్యానికి మించి లోడ్ చేస్తున్న టిప్పర్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగించేలా కంకర టిప్పర్ల రవాణా కొనసాగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తనిఖీలు నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘించే టిప్పర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# రాఖీతో మరింత బలపడిన అన్నాచెల్లెళ్ల బంధం



**- గుండెపురిలో వైభవంగా రాఖీ వేడుకలు..**

**- సోదరులకు రాఖీ కట్టిన సవిత**

నాగారం, ఆగస్టు 28. నిజం చెపుతాం భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిబింబంగా నిలిచే రక్షాబంధన్ వేడుకలను మండలం గుండెపురి గ్రామంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.తెలంగాణ సాంస్కృతిక సారథి ఉ ద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు పాలకుర్తి శ్రీకాంత్, పాలకుర్తి నాగరాజు సోదరుల నివాసంలో రక్షాబంధన్ వేడుకలు వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా వారి సోదరి పాలకుర్తి సవిత సోదరులకు రాఖీలు కట్టి ఆశీర్వదించారు.ఈ సందర్భంగా పాలకుర్తి శ్రీకాంత్ మాట్లాడుతూ..భారతీయ సంస్కృతిలో ప్రతి పండుగ వెనుక ఒక గొప్ప జీవన సందేశం దాగి ఉంటుందని తెలిపారు.శ్రావణ పౌర్ణమి రోజున జరుపుకునే రక్షాబంధన్ అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల మధ్య ప్రేమ, ఆప్యాయత, విశ్వాసం, పరస్పర రక్షణకు ప్రతీకగా నిలుస్తుందన్నారు.అందుకే దీనిని రాఖీ పౌర్ణమి, నూలుపౌర్ణమి అని కూడా పిలుస్తారని పేర్కొన్నారు.

రాఖీ కేవలం చేతికి కట్టే నూలుదారం కాదని, దాని వెనుక ప్రేమ, ఆత్మీయత, రక్షణకు సంబంధించిన పవిత్ర సంకల్పం దాగి ఉ ంటుందని వివరించారు. సోదరి తన సోదరుడి క్షేమాన్ని కోరుతూ రాఖీ కడుతుందని, సోదరుడు జీవితాంతం ఆమెకు అండగా ఉంటాననే భరోసాను వ్యక్తం చేస్తారని అన్నారు. రక్ష అంటే కాపాడటం.. బంధన్ అంటే బంధం.. రక్షాబంధన్ అంటే రక్షణతో కూడిన పవిత్ర బంధం అని కొనియాడారు.ఈ వేడుకల్లో పాలకుర్తి శ్రీకాంత్, పాలకుర్తి నాగరాజు, పాలకుర్తి సవిత, పాలకుర్తి వీరయ్య, పాలకుర్తి సుజాత, పాలకుర్తి విజిత, పాలకుర్తి స్వరూప, గుర్రం నందకిషోర్, రిత్విక, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రాఖీ



**- నాగారం మండలంలోని పలు గ్రామాల్లో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు**

నాగారం ఆగస్టు 28.నిజం చెపుతాం రక్షాబంధన్‌ను పురస్కరించుకుని నాగారం మండల పరిధిలోని పలు గ్రామాల్లో శుక్రవారం రాఖీ వేడుకలను ఘనంగా నిర్వహించారు.అక్కాచెల్లెళ్లు తమ సోదరులకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. సోదరులు అక్కాచెల్లెళ్లకు కానుకలు అందజేసి ఆత్మీయతను చాటుకున్నారు.పండుగ సందర్భంగా గ్రామాల్లోని ఇళ్ల వద్ద సందడి నెలకొంది. చిన్నారులు, యువతులు, మహిళలు ఉత్సాహంగా రాఖీ వేడుకల్లో పాల్గొన్నారు.కుటుంబ సభ్యులు ఒకచోట చేరి మిఠాయిలు పంచుకుంటూ పండుగను ఆనందంగా జరుపుకున్నారు.అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల మధ్య ప్రేమానురాగాలు, ఆప్యాయతకు ప్రతీకగా నిలిచే రక్షాబంధన్ వేడుకలు గ్రామాల్లో ఆత్మీయ వాతావరణంలో కొనసాగాయి

# మంత్రి ఉత్తమ్,ఎమ్మెల్యే పద్మావతిలపై అసత్య ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదు

కోదాడ, ఆగస్టు 28 (నిజం చెపుతాం)కోదాడ, హుజూర్ నగర్ నియోజకవర్గాల అభివృద్ధియే ధ్యేయంగా అహర్నిశలు శ్రమిస్తున్న రాష్ట్ర మంత్రి నలమాద ఉ త్తమ్‌కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిలపై లేనిపోని అసత్య ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని కాంగ్రెస్ నాయకులు తీవ్రస్థాయిలో హెచ్చరించారు.శుక్రవారం వార్డు కౌన్సిలర్ పాశం శ్రీను నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులుమాట్లాడారు.బిఆర్ఎస్ కార్యకర్త మాదాల ఉపేందర్ గతంలో కౌన్సిలర్‌గా పోటీ చేసి ఓడిపోయారని, ఆయన స్థాయి ఏంటో తెలుసుకొని మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతిలపై విమర్శలు చేయాలని హితవు పలికారు.ప్రభుత్వం చేపడుతున్న



సంక్షేమం,అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై ఏవైనా సందేహాలు ఉంటే బాధ్యతాయుతంగా ప్రశ్నించాలే తప్ప,స్వార్థ రాజకీయాల కోసం వ్యక్తిగత ఆరోపణలకు దిగడం సరైన పద్ధతి కాదని స్పష్టం చేశారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ కోదాడ నియోజకవర్గంలో సాగించిన దందాలు, అక్రమాలపై తీవ్ర స్థాయిలో ప్రజల్లో వ్యతిరేకత రావడం వల్లే బిఆర్ఎస్‌ను ప్రజలు తిరస్కరించి ఓడించారని ఈ సందర్భంగా గుర్తుచేశారు. నాయకులు ఇప్పటికైనా హద్దుమీరి మాట్లాడటం మానుకోకపోతే తగిన రీతిలో బుద్ధి చెబుతామని హెచ్చరించారు.ఈ సమావేశంలో పలువురు స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ సమావేశంలో నాయకులు ఈదుల కృష్ణయ్య, కట్టబోయిన శ్రీనివాస యాదవ్, గుండెల సూర్యనారాయణ యాదవ్, మోడెం సైదుబాబు, కోట హరీష్, చీదెళ్ల హనుమంతరావు,యలగందుల శ్రీను, చింతలపాటి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఖానాపూర్ బీఆర్ఎస్ క్యాంపు కార్యాలయంలో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు



**●ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్‌కు రాఖీలు కట్టిన బంజారా సోదరీమణులు,కౌన్సిలర్లు,మలేషియా బాధిత కుటుంబాలు**

**●తోడబుట్టిన అన్నలా అండగా నిలుస్తున్నారని జాన్సన్ అన్నపై నియోజకవర్గ ఆడబిడ్డల ప్రశంసలు**

జన్నారం,ఆగస్టు 28,(నిజం చెపుతాం న్యూస్) అన్నాచెల్లెళ్ల పవిత్ర అనుబంధానికి ప్రతిరూపమైన రక్షాబంధన్ పండుగను ఖానాపూర్ పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో అత్యంత వైభవంగా,పండగ వాతావరణంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఖానాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ కి బంజారా సోదరీమణులు,స్థానిక మహిళా కౌన్సిలర్లు,పార్టీ మహిళా నాయకురాళ్లతో పాటు మలేషియా బాధిత కుటుంబ సభ్యులు స్వయంగా రాఖీలు కట్టి,హృదయపూర్వక శు భాకాంక్షలు తెలిపారు.

## ప్రజాసేవలో 'అన్న'గా నిలిచిన జాన్సన్ నాయక్

ఈ సందర్భంగా ఆడబిడ్డలు మాట్లాడుతూ..భూక్యా జాన్సన్ నాయక్ తమకు కేవలం ఒక నాయకుడిగానే కాకుండా,తమ కష్టసుఖాల్లో అండగా నిలిచే సొంత అన్నలా మారారని కొనియాడారు.నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ,ఆపద వచ్చిన వేళ కొండంత అండగా నిలుస్తున్నారని హర్షం వ్యక్తం చేశారు.ముఖ్యంగా ఉపాధి కోసం మలేషియా వెళ్లి ఇబ్బందుల్లో పడిన పేద కుటుంబాలను ఆదుకోవడంలో ఆయన చూపించిన చొరవ,అందించిన సహాయం మరవరానిదని బాధితులు భావోద్వేగంతో గుర్తుచేసుకున్నారు."ఒకే తల్లి కడుపున పుట్టకపోయినా,తోడబుట్టిన అన్న కంటే మిన్నగా మమ్మల్ని ఆదుకున్నారు" అని వారు జాన్సన్ అన్నపై తమకున్న అభిమానాన్ని చాటుకున్నారు.

## ప్రజల కష్టాల్లో అండగా ఉంటా - భూక్యా జాన్సన్ నాయక్

మహిళలు కట్టిన రాఖీలు,చూపిన ఆప్యాయత తన బాధ్యతను మరింత పెంచాయని జాన్సన్ నాయక్ తెలిపారు.రక్షాబంధన్ పండుగ నమ్మకం,ఆప్యాయత,రక్షణకు ప్రతీక అని పేర్కొంటూ...ఖానాపూర్ నియోజకవర్గ ప్రజలందరి సంక్షేమానికి,ఆడబిడ్డల రక్షణకు ఎల్లప్పుడూ ముందుంటానని హామీ ఇచ్చారు.ప్రజాసేవలోనే తనకు అసలైన తృప్తి ఉంద ని స్పష్టం చేశారు.ఈ వేడుకల్లో స్థానిక మహిళా నాయకురాళ్లు తలారి భాగ్యలక్ష్మి,గురిజాల రమ,రాచకొండ స్వప్న,యమునూరి జ్యోతిలతో పాటు పలువురు మాజీ ప్రజాప్రతినిధులు,బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ప్రేమానుబంధాలకు ప్రతీక 'రాఖీ పౌర్ణమి'




జన్నారం,ఆగస్టు 28,(నిజం చెపుతాం న్యూస్) అనురాగానికి అద్దం పడుతూ,తోడబుట్టిన బంధాన్ని మరింత బలపరిచే అపూర్వ వేడుక శ్రావణ పౌర్ణమి (రక్షాబంధన్).అక్కాచెల్లెళ్ల ప్రేమాభిమానాలు, అన్నాదమ్ముల ఆప్యాయతానురాగాలు కలనేసిన సెంటిమెంట్ పండుగ ఇది.తోబుట్టువుల ఆయురారోగ్యాలు,ఉ న్నతిని కోరుకుంటూ సోదరి కట్టే చిన్న 'దారపు పోగు' సోదరుడికి జీవితాంతం రక్షాకవచమై నిలుస్తుంది.సోదరుడి నుదుట తిలకం దిద్ది,చేతికి రక్షా బంధనాన్ని కట్టి,తీపి తినిపించి అక్కాచెల్లెళ్లు తమ ఆత్మీయతను చాటుకుంటారు.చెల్లెలి కంటికి రెప్పలా అండగా ఉంటానని,ఆమె కష్టసుఖాల్లో భాగస్వామినవుతానని అన్నలు భరోసానిస్తూ బహుమతులు అందిస్తారు.పురాణాలలో శ్రీకృష్ణ-ద్రౌపదుల బంధం,బలిచక్రవర్తి-లక్ష్మీదేవిల కథలు ఈ రక్షాబంధ ప్రాధాన్యాన్ని చాటిచెప్పగా...చరిత్రలో కూడా రాణి కర్ణావతి,అలెగ్జాండర్ భార్య రోక్సానా వంటి వారు పంపిన రాఖీలు యుద్ధాలను సైతం ఆపి,సోదరభావాన్ని నెలకొల్పిన ఆధారాలు ఉ న్నాయి.అంతేకాకుండా ఈ రోజున 'జంధ్యాల పౌర్ణమి' సందర్భంగా వేద పండితులు,ద్విజులు నూతన యజ్ఞోపవీతాన్ని ధరిస్తారు.సమాజంలో మహిళల పట్ల గౌరవాన్ని,భద్రతా భావాన్ని పెంచడానికి రాఖీ పండుగ ఒక గొప్ప వేదిక.కేవలం ఒకే కడుపున పుట్టిన వారికే పరిమితం కాకుండా,సమాజంలో స్త్రీలందరినీ సోదరీభావంతో చూడాలనే ఉన్నతమైన సందేశాన్ని ఈ శ్రావణ పౌర్ణమి మనకు అందిస్తుంది.

# నిర్మల్ జిల్లా పరిపాలనా ప్రగతి- సంక్షేమం, క్రీడలు, భూ పాలన, బ్యాంకింగ్ రంగాల ప్రత్యేక సమీక్ష

**- జిల్లా ప్రజలకు రక్షాబంధన్ పండగ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా.**

**- జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకుని బైంసా ఖేలో ఇండియా కేంద్రంలో క్రీడా పోటీలు, పతకాల ప్రదానం.**

**- పెండింగ్ భూసమస్యల దరఖాస్తులను ప్రాధాన్యత ప్రాతిపదికన త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ భవేష్ మిశ్రా ఆదేశం.**

**- . ఖానాపూర్ బ్యాంకర్ల సమీక్షా సమావేశం -- విద్యార్థుల కోసం 2,000 కొత్త బ్యాంక్ ఖాతాల ప్రారంభం వేగవంతం.**

నిర్మల్, ఆగస్టు 28:(నిజం చెపుతాం నిర్మల్ జిల్లా ప్రతినిధి):

నిర్మల్ జిల్లా వ్యాప్తంగా పాలనా యంత్రాంగం, వివిధ శాఖల ఆధ్వర్యంలో కీలక కార్యక్రమాలు జరిగాయి. రక్షాబంధన్ పండగ సందర్భంగా జిల్లా ప్రజలకు కలెక్టర్ భవేష్ మిశ్రా శుభాకాంక్షలు తెలిపారు. అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల ప్రేమానురాగాలకు ప్రతీకగా నిలిచే రక్షాబంధన్‌ను ప్రతి ఒక్కరూ ఆనందోత్సాహాలతో, ప్రశాంత వాతావరణంలో



జరుపుకోవాలని కోరారు. మహిళలకు రక్షణ, గౌరవం కల్పించాల్సిన బాధ్యతను ఈ పండుగ గుర్తుచేస్తుందని చెప్పారు. ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు, సిరిసంపదలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు.

### క్రీడా పోటీల నిర్వహణ:

జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకుని జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో బైంసాలోని ఖేలో ఇండియా వూషూ శిక్షణ కేంద్రంలో పోటీలు నిర్వహించారు. విజేతలకు జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి శ్రీకాంత్ రెడ్డి, కౌన్సిలర్ రజిత పతకాలు అందజేశారు. మేజర్ ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాలు యువతలో క్రమశిక్షణ, పట్టుదల, శారీరక దృఢత్వం పెంపొందిస్తాయని శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. "ఆరోగ్యమే మహాభాగ్యం -- క్రీడలే ఆరోగ్యానికి పునాది" అనే సందేశాన్ని ప్రతీ ఒక్కరూ ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు.

### భూసమస్యలపై తీవ్ర సమీక్ష:

పెండింగ్‌లో ఉన్న భూసమస్యల దరఖాస్తులను ప్రాధాన్యత ప్రాతిపదికన వేగంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ నుంచి తహసీల్దార్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో మండలాల వారీగా పెండింగ్ వివరాలు సమీక్షించారు. ప్రతీ దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి క్షేత్రస్థాయి విచారణ పారదర్శకంగా చేపట్టాలని సూచించారు. నిబంధనల ప్రకారం దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. ఆధారం లేని వినతులను తిరస్కరించే సమయంలో స్పష్టమైన కారణాలు నమోదు చేయాలని స్పష్టం చేశారు. రెవెన్యూ, సర్వే బృందాలు సమన్వయంతో పనిచేసి భూవివాదాలు వేగంగా ముగించాలని ఆదేశించారు.

### బ్యాంకింగ్ రంగం, విద్యార్థి ఖాతాల వేగవంతం:

ఖానాపూర్ ఎంపీడీవో కార్యాలయంలో మొదటి త్రైమాసిక ఉమ్మడి మండల స్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశం జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్ ఆధ్వర్యంలో జరిగింది. రైతు రుణాలు, కిసాన్ క్రెడిట్ కార్డుల పునరుద్ధరణ, స్వయం సహాయక సంఘాల బ్యాంక్ అనుసంధానం, ప్రధానమంత్రి ఉపాధి కల్పన, ముద్రా, వీధి వ్యాపారుల ఆత్మనిర్భర్ నిధి పథకాల అమలు తీరుపై సమీక్షించారు. విద్యార్థులకు ప్రభుత్వం నుంచి అందే ఉపకార వేతనాలు సకాలంలో ఖాతాల్లో జమ అయ్యేలా 2,000 కొత్త బ్యాంక్ ఖాతాల ప్రారంభ ప్రక్రియను వేగవంతం చేయాలని లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ అధికారులకు, బ్యాంక్ మేనేజర్లకు మార్గదర్శకాలు ఇచ్చారు.

# పర్యావరణానికి మహోత్సవం





**- .. ప్రకృతి మిత్ర ఆధ్వర్యంలో గండి రామన్న అర్బన్ పార్క్‌లో వృక్ష రక్షాబంధన్**

**- .. కదంబ వృక్షాలకు ఎకో-ఫ్రెండ్లీ రాఖీలు కట్టిన పర్యావరణ ప్రేమికులు**

నిర్మల్, ఆగస్టు 28:(నిజం చెపుతాం నిర్మల్ జిల్లా ప్రతినిధి):

నిర్మల్ జిల్లా చించోలి పరిధిలోని గండి రామన్న అర్బన్ పార్క్ వేదికగా ప్రకృతి మిత్ర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో "వృక్ష రక్షాబంధన్" కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. రక్షాబంధన్ పర్వదిన మహోత్సవాన్ని పురస్కరించుకుని పర్యావరణ పరిరక్షణ, అటవీ సంపద ఆవశ్యకతపై ప్రజలలో చైతన్యం నింపేందుకు ఈ వినూత్న కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

ప్రకృతి సిద్ధమైన పద్ధతులలో కదంబ వృక్షాల భాగాలు, రాఖీ తీగలను ఉపయోగించి నిర్వాహకులు స్వయంగా ఎకో-ఫ్రెండ్లీ రాఖీలను తయారు చేశారు. ఈ ప్రత్యేక రాఖీలను పార్కు సందర్శకులు, పర్యావరణ ప్రేమికులతో కలిసి చెట్లకు కట్టించారు. మానవ సంబంధాలలో సోదర సోదరీ బంధం ఎంతటి విశిష్టమైనదో, పర్యావరణ పరిరక్షణలో చెట్లతో మానవాళికి ఉన్న అనుబంధం కూడా అంతే పవిత్రమైనదని వివరించారు. చెట్లను సంరక్షించడం ద్వారానే మానవ మనుగడ సాధ్యమవుతుందని, ప్రతి ఒక్కరూ వృక్షాలను సొంత కుటుంబ సభ్యుల్లా కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సారంగాపూర్ డిప్యూటీ రేంజ్ అధికారి ఎం.డి. నజీర్ ఖాన్ పాల్గొని వృక్షాల ప్రాముఖ్యతను వివరించారు. ప్రకృతి మిత్ర సంఘం ప్రతినిధులు డాక్టర్ సంపత్ కుమార్, డాక్టర్ మధు, రమణారెడ్డి, సిద్ధూ, స్వదేశ్ పరికిపండ్ల, అశోక్ కుమార్, ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ, సామాజిక అటవీకరణ, మొక్కల పెంపకం వంటి సేవా కార్యక్రమాలలో భాగస్వాములు కావాలనుకునే ఆసక్తి గల పర్యావరణ ప్రేమికులు, యువత, విద్యార్థులు ప్రకృతి మిత్ర స్వచ్ఛంద సంస్థలో సభ్యత్వం పొందవచ్చని నిర్వాహకులు తెలిపారు. సభ్యత్వం పొందగోరే వారు సంస్థ ప్రతినిధులను నేరుగా సంప్రదించి తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు.

# చట్టాన్ని బేఖాతరు చేస్తూ 'సమాంతర ప్రభుత్వం'... గ్రామాభివృద్ధి కమిటీ దౌర్జన్యానికి పరాకాష్ట

**- జిల్లా పాలనాధికారి 'స్పందన/అర్జీల దినోత్సవం'లో మొరపెట్టుకున్నా దక్కని న్యాయం --- నిర్మల్ జిల్లా బొప్పారంలో తనపై జరుగుతున్న వికృత కక్షసాధింపుపై బాధితుడు బద్ధం రాజు ఆవేదన**



నిర్మల్/సోన్ ఆగస్టు 28:(నిజం చెపుతాం నిర్మల్ జిల్లా ప్రతినిధి):

రాజ్యాంగబద్ధమైన లేదా చట్టబద్ధమైన ఎలాంటి అధికారాలు లేకపోయినప్పటికీ, తామే ఒక 'సమాంతర ప్రభుత్వం' నడుపుతున్నట్లు గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు చెలరేగిపోతున్నారని నిర్మల్ జిల్లా సోన్ మండల పరిధిలోని బొప్పారం గ్రామానికి చెందిన బాధితుడు బద్ధం రాజు (తండ్రి: వెంకన్న) ఆరోపిస్తున్నారు. తనలాంటి సామాన్య రైతుపై కమిటీ సభ్యులు, కొందరు వ్యక్తులు కలసి తీవ్ర వేధింపులు, అక్రమాలకు పాల్పడుతున్నారని స్వయంగా బాధితుడే ఆరోపిస్తున్నారు.

జిల్లా పాలనాధికారి అర్జీల స్వీకరణ కార్యక్రమంలో స్వయంగా కలసి ఒకటి రెండు సార్లు పూర్తి వివరాలతో విన్నప పత్రం అందజేసినప్పటికీ, ఇప్పటివరకు అధికారులు ఎలాంటి చట్టపరమైన చర్యలు తీసుకోకపోవడంతో కమిటీ సభ్యుల ఆగడాలు మరింత శృతిమించాయని బాధితుడు రాజు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు.

### ఘటన వివరాలు డ అక్రమాలపై బాధితుడి ఆరోపణలు:

అధికారిక భూకొలతలపై అడ్డంకులు: తన సర్వే సంఖ్య 65/2 లోని భూమిని కొలిచేందుకు సోన్ మండల భూమి కొలతల నిపుణుడికి అధికారికంగా రుసుము చెల్లించి ఏర్పాట్లు చేసుకోగా... గ్రామానికి చెందిన బద్ధం జయవ్వ, బద్ధం శ్రీనివాస్, బద్ధం పుష్ప అనే వ్యక్తులు కమిటీ సభ్యులతో చేతులు కలిపి ఆ కొలతలను అడ్డుకున్నారని బాధితుడు ఆరోపిస్తున్నారు.

రూ. 30,000 అక్రమ వసూలు: కమిటీ పంచాయితీ పేరుతో తనను పిలిపించి, తన వద్ద నుంచి అక్రమంగా రూ. 30,000 వసూలు చేశారని బాధితుడు రాజు వెల్లడించారు.

రక్షకభటుల ముందే మాట దాటవేత: ఈ దోపిడీపై తాను రక్షకభటులను ఆశ్రయించగా, వారి సమక్షంలో డబ్బులు తిరిగి ఇస్తామని ఒప్పుకున్న కమిటీ సభ్యులు... బయటకు వచ్చాక ఒక్క రూపాయి కూడా ఇవ్వకుండా "నీకు దిక్కున్న చోట చెప్పుకో" అంటూ బహిరంగంగా బెదిరింపులకు దిగారని బాధితుడు ఆరోపిస్తున్నారు.

కుల బహిష్కరణ -- భూమి బీడుగా మార్పు: అధికారులను, రక్షకభటులను ఆశ్రయించాననే కక్షతో కమిటీ నాయకులు ఏకంగా తనపై కుల బహిష్కరణ వేటు వేశారని, తన జీవనాధారమైన 2 ఎకరాల 27 గుంటల భూమిలో పంట వేయకుండా అడ్డుపడి, ఆ భూమిని బలవంతంగా బీడు భూమిగా మార్చేశారని రాజు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### అర్జీల దినోత్సవంలో మొరపెట్టుకున్నా నిరాశేనని బాధితుడి ఆరోపణ!

కన్న తల్లిని కోల్పోయి, ఇద్దరు చిన్న పిల్లల పోషణ భారంగా మారిన తరుణంలో తన భూమే తనకు ఆధారమని బాధితుడు ఆవేదన చెందుతున్నారు. సమస్య పరిష్కారం కోసం జిల్లా పాలనాధికారి ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో ఒకటి రెండు సార్లు పూర్తి వివరాలతో దరఖాస్తులు సమర్పించినా, అధికారులు స్పందించకపోవడం వల్ల కమిటీ సభ్యులు మరింత రెచ్చిపోతున్నారని బాధితుడు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం, యంత్రాంగం కళ్లముందే ఉన్నా... తామే ఒక ప్రభుత్వంలా ప్రవర్తిస్తూ తన కుటుంబానికి ప్రాణసంకటంగా మారారని రాజు వాపోతున్నారు.

"నా వద్ద అన్ని రకాల ఆధారాలు ఉన్నాయి. రాజ్యాంగానికి విరుద్ధంగా, చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని ఒక సమాంతర ప్రభుత్వంలా వ్యవహరిస్తున్న కమిటీ నాయకులు, సభ్యులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలి. నా భూమి నాకు దక్కేలా చూసి, నా కుటుంబానికి న్యాయం చేయాలి."

**--- బాధితుడు బద్ధం రాజు**
**(సంచారవాణి: 9505020510)**

సామాన్య రైతు కుటుంబాన్ని రోడ్డున పడేసి, చట్టానికి సవాల్ విసురుతున్న ఈ కమిటీ దౌర్జన్యాలపై జిల్లా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు ఇప్పటికైనా తక్షణమే స్పందించి కఠిన చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూడాలి!

# ఘనంగా రాఖీల పండుగ...



గండిపేట్, ఆగస్టు 28 (నిజం చెపుతాం): అన్నా చెల్లెల బంధం అనుబంధానికి ప్రతీక... రాఖీ పండుగ. రాఖీ పండుగ పురస్కరించుకొని రాఖీ పండుగను ఘనంగా ప్రజలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా గోల్కొండ జిల్లా బిజెపి ఎస్సీ మోర్చా అధ్యక్షులు మజ్జి. పూర్ణచంద్రావు కు చిన్నారులు రాఖీల కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ రాఖీల పండుగ కుటుంబ సభ్యులతో ఘనంగా జరుపుకోవడం జరిగింది. కాగా లంగర్ హౌస్ బాపు ఘాట్ గాంధీనగర్ ప్రాంతానికి చెందిన



అభిరామ్ తివారికి సోదరి సంజనా తివారి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు.

# శ్రావణ శుక్రవారం సందర్భంగా కుంకుమార్చన



శేరిలింగంపల్లి, ఆగష్టు 28 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - శ్రావణ మాసం సందర్భంగా శుక్రవారం రోజు చందానగర్, గౌతమి నగర్ వేముకుంట లో గల శ్రీ శ్రీ శ్రీ మహాశక్తి లలితా పోచమ్మ దేవాలయం లో లలితా సహస్రనామ సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. సుమారు 300 మహిళలు అమ్మవారి లలితా సహస్రనామ. కుంకుమార్చనలో పాల్గొన్నారు, మరియు రాఖీ పౌర్ణమి సందర్భంగా మహిళా సోదరీమణులు పూజకు వచ్చిన వారికి సోదర భావంతో అందరికి రాఖీలు కట్టి ఆశీర్వాదాలు తీసుకున్నారు అనంతరం సుమారు 1000 మంది భక్తులు అన్నప్రాసాదం స్వీకరించినారు. ఈ పూజలో పీసీసీ జనరల్ సెక్రటరీ వి. జగదీశ్వర్ గౌడ్, తాజా మాజీ కార్పొరేటర్ మంజుల రగునాథరెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు రఘునందనరెడ్డి, నాయకులు భక్తులు పాల్గొన్నారు. జిల్లా సెక్రటరీ కట్ల శేఖర్ రెడ్డి భక్తులకు అన్నదానం చేశారు. శేఖర్ రెడ్డి కుటుంబ సభ్యులకు భక్తులందరికి దేవాలయ కమిటీ తరపున ధన్యవాదాలు తెలియచేస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

# గాజుల్పేట్ కాశీ విశ్వనాథాలయంలో శ్రావణ పౌర్ణమి మహోత్సవం- భక్తిశ్రద్ధలతో 15వ రోజు

**మహారుద్రాభిషేకం, నయనానందకరంగా పల్లకీ సేవ**

**- శివనామస్మరణతో మారుమోగిన ఆలయ ప్రాంగణం**

**- విశేష పూజల్లో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, భక్తులు**

నిర్మల్ ఆగస్టు 28:(నిజం చెపుతాం నిర్మల్ జిల్లా ప్రతినిధి):

శ్రావణ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని గాజుల్పేట్‌లోని కాశీ విశ్వనాథ ఆలయంలో శ్రావణమాస ఉత్సవాలు అత్యంత వైభవంగా సాగాయి. ఉత్సవాల్లో భాగంగా 15వ రోజు అర్చకులు మహారుద్రాభిషేకం కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు.

ప్రతి పౌర్ణమి సందర్భంగా నిర్వహించే సాంప్రదాయ పల్లకీ సేవను కంటికి ఇంపుగా, కన్నులపండువగా జరిపారు. స్వామివారి పల్లకీ సేవ ఆలయ ప్రాంగణంలో సాగుతున్నంత సేపూ భక్తుల శివనామస్మరణతో పరిసరాలు మారుమోగాయి.

ఈ ఆధ్యాత్మిక వేడుకల్లో దేవరకోట మాజీ చైర్మన్ ఆమెడ శ్రీధర్, పూర్ణేందర్, పడిగెల శివ, దేవరకోట మాజీ డైరెక్టర్ అయ్యన్నగారి శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ లింగన్న, దేవరకోట మాజీ డైరెక్టర్ దార్ల రాజేశ్వర్, రవి, లక్ష్మణ్, పోశెట్టి, వార్డు సభ్యులు, స్థానిక మహిళలు ఈ కార్యక్రమంలో విశేష సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.



Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# అక్రమ షెడ్లపై కొరడా...

### మియాపూర్‌లో జీహెచ్ఎంసీ అధికారుల కూల్చివేతలు...

శేరిలింగంపల్లి, ఆగష్టు 28 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్ మున్సిపల్ పరిధిలోని మియాపూర్ బీకే ఎన్‌క్లేవ్ వద్ద అక్రమంగా నిర్మించిన షెడ్లపై జీహెచ్ఎంసీ అధికారులు చర్యలు చేపట్టారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన షెడ్లను అధికారులు డెమాలిషన్ యంత్రాలతో కూల్చివేశారు. అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదులు, నిబంధనల ఉల్లంఘనలను పరిశీలించిన అనంతరం అధికారులు




ఈ చర్యలు చేపట్టినట్లు తెలిసింది.

# భద్రాచలంలో ఫుడ్ సేఫ్టీ అధికారుల ఆకస్మిక తనిఖీలు

భద్రాచలం ఆగస్టు 28(నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం: పట్టణంలోని మార్కెట్ ప్రాంతంలో ఫుడ్ సేఫ్టీ అధికారులు శుక్రవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. జిల్లా ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ ఈ.శరత్ ఆధ్వర్యంలో సుమారు 15 కిరాణా దుకాణాలు, జనరల్ స్టోర్స్, ఆహార విక్రయ కేంద్రాలను తనిఖీ చేశారు. మిఠాయిలు, క్యాండీలు, ప్యాకేజ్డ్ ఫుడ్ తదితరాల నాణ్యత, ప్యాకింగ్, లేబులింగ్, గడువు తేదీలు, నిల్వ విధానాలను పరిశీలించారు. నాణ్యతపై అనుమానం ఉన్న ఆహార పదార్థాల నమూనాలను సేకరించి ప్రయోగశాల పరీక్షలకు పంపించారు. నిబంధనలకు



విరుద్ధంగా, వినియోగానికి అనర్హంగా ఉన్న సుమారు 30 కిలోల ఆహార పదార్థాలను గుర్తించి డిస్కార్డ్ చేయించారు. ప్రతి ఆహార వ్యాపారి తప్పనిసరిగా ఎఫ్ ఎస్ ఎస్ ఏ ఐ ఫుడ్ లైసెన్స్ లేదా రిజిస్ట్రేషన్ కలిగి ఉండాలని అధికారులు సూచించారు. ఆహార పదార్థాలను పరిశుభ్రమైన వాతావరణంలో నిల్వ చేయడంతో పాటు ఎఫ్ ఎస్ ఎస్ ఏ ఐ,నాణ్యతా ప్రమాణాలను పాటించాలని తెలిపారు. ప్రజలకు సురక్షితమైన, నాణ్యమైన ఆహారం అందేలా తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ ఈ.శరత్ తెలిపారు.

# పేద విద్యార్థి భవిష్యత్తుకు మదర్ థెరిస్సా ట్రస్ట్ " భరోసా"

### ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న అఖిల్‌కు రూ.15 వేల ఆర్థిక సహాయం

### పేదరికం విద్యకు అడ్డంకి కాకూడదు: ట్రస్ట్ చైర్మన్ కొప్పుల మురళి

భద్రాచలం టౌన్,ఆగస్టు 28. (నిజం చెపుతాంన్యూస్) భద్రాద్రి కొత్తగూడెంజిల్లా:చదువుకోవాలనే పట్టుదల ఉన్నప్పటికీ ఆర్థిక పరిస్థితులు ప్రతికూలంగా మారిన పేద విద్యార్థికి మదర్ థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ అండగా నిలిచింది. ఇంజనీరింగ్ విద్యను కొనసాగించేందుకు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న భద్రాచలం పట్టణానికి చెందిన రేపాక అఖిల్‌కు ట్రస్ట్ ఆధ్వర్యంలో, దాతల సహకారంతో రూ.15 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు.అఖిల్‌కు ఇబ్రహీంపట్నంలోని సెయింట్ ఇంజనీరింగ్ కాలేజీలో ఈసీఈ విభాగంలో సీటు లభించింది. ఇంజనీరింగ్ విద్యను అభ్యసించాలనే ఆసక్తి, ప్రతిభ ఉన్నప్పటికీ కుటుంబ ఆర్థిక పరిస్థితులు అనుకూలంగా లేకపోవడంతో అతను ఇబ్బందులు ఎదుర్కొన్నాడు. ఏడాదికి సుమారు రూ.50 వేల కాలేజీ ఫీజు చెల్లించే స్థోమత లేకపోవడంతో అఖిల్ కుటుంబం ఆందోళనకు గురైంది.ఈ విషయం మదర్ థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ దృష్టికి రావడంతో నిర్వాహకులు స్పందించి విద్యార్థి చదువుకు అండగా నిలిచారు. దాతల సహకారంతో సమకూర్చిన రూ.15 వేల ఆర్థిక సహాయాన్ని ట్రస్ట్ చైర్మన్ కొప్పుల మురళి విద్యార్థి అఖిల్‌కు అందజేశారు.

ఈ సందర్భంగా కొప్పుల మురళి మాట్లాడుతూ, పేదరికం



కారణంగా ఏ విద్యార్థి విద్యకు దూరం కాకూడదనే లక్ష్యంతో మదర్ థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ పనిచేస్తోందని తెలిపారు. అఖిల్ ఇంజనీరింగ్ విద్యను ఆర్థిక ఇబ్బందులు లేకుండా కొనసాగించేందుకు రూ.15 వేల సహాయం అందించినట్లు పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి జీవితంలో విద్యకు ఎంతో ప్రాధాన్యత ఉందని, విద్య ద్వారానే ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవచ్చని అన్నారు. చదువుకోవాలనే ఆసక్తి, ప్రతిభ ఉన్నప్పటికీ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విద్యార్థులకు మదర్ థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని మురళి తెలిపారు. సమాజంలోని దాతలు, సేవాభావం కలిగిన వ్యక్తులు పేద విద్యార్థుల విద్యాభ్యాసానికి తమవంతు సహకారం అందించాలని ఆయన కోరారు. అడగగానే స్పందించి ముందుకు వచ్చి పేద విద్యార్థి చదువు కోసం ఆర్థిక సహాయం అందించిన సభ్యులకు , స్నేహితులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు చోళ ఇన్సూరెన్స్ మేనేజర్ వి.బాలరాజు, కోమటిరెడ్డి చైతన్య, బందా సాయికుమార్, హరి, నాగేంద్ర, ప్రదీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పివీ టిజిల వారోత్సవాలను జయప్రదంచేయాలి

### తెలంగాణ ఆదివాసీ పి వి టి జి ల ఐక్య వేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ముర్ల రమేష్ పిలుపు .

భద్రాచలం ఆగస్టు 28(నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:ఆగష్టు 31 తెలంగాణ ఆదివాసీ పి వి టి జి ల ఐక్య వేదిక ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆగష్టు 31 సెప్టెంబర్ 6 వరకు జరిగే వారోత్సవాలను జయప్రదం చేయాలని పిలుపు.చెంచు కొలాం,తోటి,కొండరెడ్డి గ్రామాలలో ఘనంగా జెండా ఆవిష్కరణలు జరపాలి.చెంచు కొలాం,తోటి ,కొండరెడ్డి, ఆదిమ జాతులకు ప్రత్యేక కార్పొరేషన్ సాధించేవరకు తెలంగాణ ఆదివాసీ పి వి టి జి ల ఐక్య వేదిక అధ్వర్యంలో సంఘటితంగా పోరాడాలాలి ముర్ల రమేష్,తెలిపారు.



# కోదాడలో సీఐ దూకుడు.. ప్రజలపై పోలీసుల ప్రతాపం!





### డబ్బా కొట్టు వివాదంలో ఉద్రిక్తత

### బాధితులపై చేయిచేసుకున్నారని ఆరోపణలు

### వార్తా కవరేజీకి వెళ్లిన జర్నలిస్టులకూ అడ్డంకులు?

కోదాడ, ఆగస్టు 28, నిజం చెపుతాం: డబ్బా కొట్టు వివాదం కోదాడ పట్టణంలో తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. వివాదం నేపథ్యంలో పోలీసులు, బాధితులు, స్థానికుల మధ్య వాగ్వాదం చోటుచేసుకోగా.. పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చే క్రమంలో తోపులాట వంటి పరిణామాలు చోటుచేసుకున్నాయి. రాఖీ పండగ నాడు ఆడపడుచులపై చేయి చేసుకున్న సిఐ ఇది చాలా దురదృష్టకరం.ఈ ఘటనలో పట్టణ సీఐ బాధితుల పట్ల దురుసుగా ప్రవర్తించడంతో పాటు చేయిచేసుకున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు.

### జర్నలిస్టుల విధులకు అడ్డంకులా?

ఘటనను కవర్ చేసేందుకు వెళ్లిన జర్నలిస్టులను సైతం పోలీసులు అడ్డుకున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. వీడియో చిత్రీకరణ విషయంలో పోలీసులు అభ్యంతరం వ్యక్తం చేయడంతో పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారిందని జర్నలిస్టులు చెబుతున్నారు.

ం

ప్రజలకు రక్షణగా నిలవాల్సిన పోలీసులు.. ఫిర్యాదు చేసేందుకు వచ్చే వారితో దురుసుగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వస్తుండటంపై స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

### "ఫ్రెండ్లీ పోలీసింగ్ అంటే ప్రజలను భయపెట్టడమేనా?"

"ఫిర్యాదు చేసేందుకు వచ్చిన వారిని గంటల తరబడి వేచి పెట్టడమేనా?" అంటూ స్థానికులు నిలదీస్తున్నారు.

### ఉన్నతాధికారులు స్పందించాలి

ఘటనపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేపట్టి వాస్తవాలను వెల్లడించాలని బాధితులు, జర్నలిస్టులు కోరుతున్నారు. పోలీసుల వివరణ ఏమిటి? ఘటనలో అసలు ఏం జరిగింది? అనే అంశాలపై స్పష్టత రావాల్సి ఉంది.

# హెల్మెట్ ధరించిన వారికి రాఖీ కట్టిన ఖని: ట్రాఫిక్ సిబ్బంది





### మున్సిపల్ టీ జంక్షన్ వద్ద ట్రాఫిక్ అవగాహన

రామగుండం ఆగస్టు 28, (నిజం న్యూస్)
గోదావరిఖనిలో రాఖీ పౌర్ణమి,
రక్షాబంధన్ పండుగ పురస్కరించుకొని,ట్రాఫిక్ పై అవగాహన కార్యక్రమం శుక్రవారం జరిగింది.ట్రాఫిక్ ఏసిపి రామగుండం సి హెచ్. శ్రీనివాస్ ఆదేశానుసారం, రామగుండం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని స్థానిక మున్సిపల్ చౌరస్తా వద్ద,హెల్మెట్ ధరించి వచ్చిన వాహనదారునికి రాఖీ కట్టడం జరిగింది.మీ రక్షనే మీ కుటుంబ శ్రీరామరక్ష..అనే నినాదంతో ఈ
కార్యక్రమం నిర్వహించారు.ఈ
కార్యక్రమంలో..ట్రాఫిక్ సి.ఐ రాజేశ్వర్ రావు,
ఎస్సై జి.హరి శేఖర్, ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రాఖీ కట్టిన కార్మిక మహిళలు..





### కేసీఆర్ పాలనను గుర్తుచేసిన హరీష్ రెడ్డి

రామగుండం ఆగస్టు 28,( నిజం న్యూస్)
ఓల్డ్ అశోక్ మేస్త్రి అడ్డా టాపీ భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో..రక్షాబంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో పాల్గొన్న కార్మిక మహిళలు హరీష్ రెడ్డికి రాఖీలు కట్టి ఆశీర్వదించారు.హరీష్ రెడ్డి మాట్లాడుతూ..కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం మహిళల సంక్షేమానికి పెద్దపీట వేసిందని,కల్యాణ లక్ష్మి,షాదీ ముబారక్,కేసీఆర్ కిట్ వంటి పథకాలతో పేద కుటుంబాలకు అండగా నిలిచిందన్నారు. మహిళల ఆర్థిక, సామాజిక భద్రత కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదేనని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమై ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తోందని విమర్శించారు.తెలంగాణలో మళ్లీ కేసీఆర్ నాయకత్వం రావాల్సిన అవసరం ఉందని, రానున్న రోజుల్లో కేసీఆర్‌ను ముఖ్యమంత్రిగా చేసేందుకు మహిళలు, కార్మికులు,బీఆర్ఎస్ కార్యకర్తలు ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో టాపీ భవన నిర్మాణ కార్మిక సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు దిగువ యాదగిరి,బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జహీద్ పాషా,బక్కి కిషన్,కృష్ణస్వామి, చొప్పరి శ్రీనివాస్,నిమ్మరాజుల సాగర్,మేకల రామస్వామి, రంగు దుర్గాప్రసాద్, బోట్ల పోషం,రౌతు గణేష్,రిషి,మామిడాల రాము,బోడకుంట వెంకటలక్ష్మి,కదార్ల శ్రీధర్,బండి రాజు,దిడ్డి కుమార్,కొండ సురేష్,నిజం,చాంద్ తదితరులు పాల్గొన్నారు.

# చేయూత పింఛన్లకు..ఆగస్టు 31 వరకే ఛాన్స్.

### ఎంపీడీఓ వై.దీపిక.

బయ్యారం:ఆగస్టు28.
(నిజం చెపుతాం )
అర్హులైన పేదలు,బలహీన వర్గాలకు సామాజిక భద్రత కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చేయూత పథకం కింద కొత్త పెన్షన్లు అందించనుందని బయ్యారం మండల ఎంపీడీఓ వై.దీపిక అన్నారు.ఈ పింఛన్ల కోసం ఆగస్టు 31 వరకు మాత్రమే అర్హులు దరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు.గతంలో దరఖాస్తు చేసిన వారు మళ్లీ అప్లై చేయనవసరం లేదని స్పష్టం చేశారు.గడువులోగా దరఖాస్తు చేసిన వారికి కొత్త పెన్షన్లు అందనున్నాయని ఆమె తెలిపారు. డయాలసిస్ రోగులు,దివ్యాంగులు,గీత,నేత కార్మికులతోపాటు తలసీమియా,సికిల్ సెల్ అనీమియా,హీమోఫీలియా రక్త సంబంధిత వైకల్య బాధితులకు కూడా దివ్యాంగుల కేటగిరీలో పింఛన్లు అప్లై చేసుకోవాలని ఎంపీడీఓ తెలిపారు.





### బయ్యారంలో ఘనంగా రాఖీ పౌర్ణమి.

బయ్యారం:ఆగస్టు.28.(నిజం చెపుతాం )బయ్యారం మండల కేంద్రంలో రాఖీ పౌర్ణమిని ఘనంగా జరుపుకొన్నారు. అక్కా చెల్లెల్లు,అన్నదమ్ముల ప్రేమానురాగాల బంధానికి ప్రతీక అయిన రాఖీ పండుగ రోజు అక్కా చెల్లెల్లు పుట్టింటికి వచ్చి అన్నదమ్ములకు రాఖీలు కట్టి, మిఠాయిలు తీనిపించుకొని ఆత్మీయ బంధాన్ని చాటుకున్నారు.మండలంలోని 29 గ్రామపంచాయతీల్లో రాఖీ పండుగ ఘనంగా నిర్వహించారు.తమ సోదరులకు రాఖీ కట్టేందుకు ఇతర గ్రామాల్లో ఉన్న మహిళలు పుట్టింటికి చేరుకున్నారు.శుక్రవారం ఉదయం కూడా రాఖీల దుకాణాల్లో అమ్మకాలు కొనసాగినట్లు వ్యాపారులు తెలిపారు.రాఖీలు కట్టిన తమ అక్కా చెల్లెళ్లకు అన్నదమ్ములు నూతన వస్త్రాలు,కానుకలు సమర్పించి ఆనవాయితీని చాటుకున్నారు.

# ఒంగోలు సమీపంలో రాడిసన్ 5 స్టార్ హోటల్

ఏపీ మంత్రి నారా లోకేశ్ ప్రకాశం జిల్లా పర్యటన సందర్భంగా ప్రాంతీయ అభివృద్ధికి సంబంధించి ఒక కీలక ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టారు. ఒంగోలు పరిసర ప్రాంతమైన చదలవాడ వద్ద రూ. 100 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న ప్రముఖ అంతర్జాతీయ బ్రాండ్ 'రాడిసన్' 5 స్టార్ హోటల్ నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ప్రసిద్ధ రవిశంకర్ గ్రూప్, రవిప్రియ హాస్పిటాలిటీస్ ఎల్ఎల్‌పీ సంస్థల సంయుక్త భాగస్వామ్యంలో అంతర్జాతీయ ప్రమాణాలతో ఈ ప్రతిష్ఠాత్మక హోటల్ రూపుదిద్దుకోనుంది.

# తొర్రూరు డివిజన్ లో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు.

### వెల్లివిరిసిన ప్రేమానురాగాలు.



మహబూబాబాద్ తొర్రూరు ఆగస్టు 28(నిజం చెపుతాం)

తొర్రూరు డివిజన్ కేంద్రంతో సహా డివిజన్ పరిధిలోని పలు మండలాలు గ్రామాల్లో శుక్రవారం నాడు రక్షాబంధన్ పర్వదిన వేడుకలను ప్రజలు సంప్రదాయబద్ధంగా, అత్యంత ఆనందోత్సాహాలతో, ఘనంగా జరుపుకున్నారు. అన్నా చెల్లెలు, అక్క తమ్ముళ్ల ప్రేమానురాగాలకు ప్రతీకైన రాఖీ పండుగను పురస్కరించుకొని శుక్రవారం నాడు డివిజన్ వ్యాప్తంగా ప్రతి ఇంట్లో పండుగ వాతావరణంతో కూడిన ఆనందోత్సాహాలు, ప్రేమానురాగాలు వెల్లివిరిసాయి. రాఖీ పండుగ సందర్భంగా శుక్రవారం తెల్లవారుజాము నుండే అక్క చెల్లెల్లు తమ సోదరులకు రాఖీలు కట్టి వారు ఆయురారోగ్యాలతో , అష్టైశ్వర్యాలతో, సుఖ సంతోషాలతో తులతూగాలని ఆకాంక్షిస్తూ ఆశీర్వాదాలు అందజేశారు. రాఖీ పండుగ సందర్భంగా తమ తమ సోదరులకు రాఖీలు కట్టి వారు కలకాలం తమకు రక్షగా ఉండాలని ఆడపడుచులు ఆకాంక్షించారు.
తమకు రాఖీలు కట్టిన సోదరీమణులకు సోదరులు తమ శక్తి మేరకు బహుమతులు, కానుకలు అందజేసి వారి ఆశీర్వాదాలు తీసుకున్నారు. కలకాలం వారికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు . రాఖీ పండుగను పురస్కరించుకొని శుక్రవారం తొర్రూరు డివిజన్ కేంద్రంలో రాఖీలు అమ్మే దుకాణాలు వినియోగదారులతో సందడిగా కనిపించాయి. అదేవిధంగా మిఠాయి దుకాణాలు కూడా పెద్ద ఎత్తున వినియోగదారులతో కళకళలాడాయి. రాఖీలు కట్టి తమ సోదరులకు మంగళహారతులు ఇచ్చి సోదరీమణులు రాఖీ శుభాకాంక్షలు తెలియజేశారు. రాఖీ పండుగ రోజున తమ తమ సోదరులకు రాఖీలు కట్టేందుకు తమ గ్రామాలకు వెళ్లేందుకు వచ్చిన మహిళా ప్రయాణికులతో తొర్రూరు డివిజన్ కేంద్రంలోని ఆర్టీసీ బస్ స్టేషన్, పరిసర ప్రాంతాలు ఎంతో సందడిగా కనిపించాయి.

# సీఎంఆర్ బియ్యం బకాయిలపై కఠిన చర్యలు..

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

**పవన సుత రైస్ మిల్ రూ.12.28 కోట్ల డిఫాల్ట్**

**ఖరీఫ్,రబీ 2021-22కు సంబంధించి 2,821.915 మెట్రిక్ టన్నుల సీఎంఆర్ బియ్యం బకాయి**

**డిఫాల్ట్ మిల్లర్‌తో పాటు ట్రక్ చిట్టీల్లో సంతకాలు చేసిన మరో వ్యక్తిపై కేసు నమోదు**

రామగుండం ఆగస్టు 28, (నిజం న్యూస్)
మంథని మండలంలోని పవన సుత రైస్ మిల్ సీఎంఆర్ బియ్యం డిఫాల్ట్‌కు సంబంధించి ప్రభుత్వ ఆదేశాల మేరకు కఠిన చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.
మంథనిలోని రావికంటి పవన్ కుమార్ యాజమాన్యంలోని పవన సుత రైస్ మిల్‌కు ఖరీఫ్,రబీ 2021-22 సీజన్లలో మొత్తం 5,798.080 మెట్రిక్ టన్నుల ధాన్యం అప్పగించగా,దానికి సమానంగా 3,891.295 మెట్రిక్ టన్నుల సీఎంఆర్ బియ్యం ప్రభుత్వానికి అందించాల్సి ఉందని తెలిపారు.అయితే మిల్లర్ ఇప్పటివరకు 1,069.380 మెట్రిక్ టన్నుల సీఎంఆర్ బియ్యాన్ని మాత్రమే ఎఫ్‌సీఐ/టీజీఎస్‌సీఎస్‌సీఎల్‌కు అందించారని పేర్కొన్నారు.
దీంతో 2,821.915 మెట్రిక్ టన్నుల సీఎంఆర్ బియ్యం బకాయి ఉన్నట్లు తెలిపారు. ఇది 4,211.813 మెట్రిక్ టన్నుల సమాన ధాన్యానికి సమానమని, దీని విలువ రూ.9,82,51,492గా ఉందని పేర్కొన్నారు. 25 శాతం పెనాల్టీ రూ.2,45,62,873 కలిపి మొత్తం డిఫాల్ట్ మొత్తం రూ.12,28,14,365గా నిర్ధారించినట్లు తెలిపారు.
రబీ 2021-22కు సంబంధించి పవన సుత రైస్ మిల్లుకు అప్పగించిన ధాన్యాన్ని మంథనిలోని శ్రీలక్ష్మి ఎంఆర్‌ఎం సూరయ్య పల్లి మిల్లుకు తరలించినట్లు తెలిపారు.
ఈ వ్యవహారానికి సంబంధించి పీపీసీల ద్వారా సమర్పించిన ట్రక్ చిట్టీలు,జాయింట్ సంతకాలను అధికారులు పరిశీలించగా,శ్రీలక్ష్మి ఎంఆర్‌ఎం, సూరయ్యపల్లికి చెందిన భాగస్వామి వొల్లాల నవీన్ కుమార్ సంతకాలు ఉన్నట్లు గుర్తించినట్లు పేర్కొన్నారు.
ప్రభుత్వానికి అప్పగించిన ధాన్యం స్వీకరణ, అంగీకారానికి సంబంధించిన ట్రక్ చిట్టీల్లో నవీన్ కుమార్ సంతకాలు ఉ



న్న నేపథ్యంలో ఆయన పాత్రపై కూడా కేసు నమోదు చేసినట్లు తెలిపారు.
పవన సుత రైస్ మిల్ యాజమాని రావికంటి పవన్ కుమార్,శ్రీలక్ష్మి ఎంఆర్‌ఎం భాగస్వామి వొల్లాల నవీన్ కుమార్‌లపై కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు.
ప్రభుత్వ ధాన్యం, సీఎంఆర్ బియ్యం విషయంలో డిఫాల్ట్‌కు పాల్పడిన మిల్లర్లపై ప్రభుత్వ ఆదేశాల మేరకు కేసులు,రికవరీ తదితర చట్టపరమైన చర్యలు కొనసాగుతాయని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో స్పష్టం చేశారు.

# జర్నలిస్టు సోదరులకు రాఖీ కట్టి.. హెల్మెట్లు అందించిన మాజీ మంత్రి సత్యవతి రాథోడ్







**జర్నలిస్టుల క్షేమంతో పాటు రోడ్డు భద్రతపై ప్రత్యేక శ్రద్ధ.. హెల్మెట్ ధరించి ప్రయాణించాలని సూచన**

మహబూబాబాద్ జిల్లా బ్యూరో,ఆగస్టు 28 నిజం న్యూస్: రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ మహబూబాబాద్‌లోని తన స్వగృహంలో జర్నలిస్టు సోదరులకు రాఖీలు కట్టి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. నిత్యం ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడానికి, వార్తల సేకరణ కోసం క్షేత్రస్థాయిలో నిరంతరం శ్రమించే జర్నలిస్టుల క్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని వారికి చిరుకానుకగా హెల్మెట్లను అందజేశారు. అనంతరం జర్నలిస్టు మిత్రులకు అల్పాహార విందు ఏర్పాటు చేసి, వారితో రాఖీ పండుగ ఆనందాన్ని పంచుకున్నారు.
ఈ సందర్భంగా సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ.. జర్నలిస్టులు ప్రజలకు, అధికారులకు, రాజకీయ నాయకులకు వారధిగా ఉంటూ నిత్యం వార్తల సేకరణ కోసం క్షేత్రస్థాయిలో పర్యటిస్తుంటారని అన్నారు. వారి భద్రతను దృష్టిలో ఉంచుకుని తన వంతు బాధ్యతగా కొందరు జర్నలిస్టు మిత్రులకు హెల్మెట్లు అందిస్తున్నట్లు తెలిపారు.
మహబూబాబాద్ జిల్లా ఎస్పీ శబరీష్ ఐపీఎస్ జిల్లాను ప్రమాద రహిత జిల్లాగా తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో రోడ్డు ప్రమాదాల నివారణపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని సత్యవతి రాథోడ్ పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి ప్రయాణించాలని, ప్రమాద సమయంలో హెల్మెట్ తలకు రక్షణ కల్పించి ప్రాణాలను కాపాడే అవకాశం ఉంటుందని తెలిపారు.
రోడ్డు ప్రమాదాల కారణంగా కుటుంబాలు పెద్ద దిక్కును కోల్పోయి రోడ్డున పడే పరిస్థితి రాకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలని ఆమె సూచించారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన సర్పంచ్ ఘటనను ప్రస్తావిస్తూ.. ఆయన హెల్మెట్ ధరించి ఉండి ఉంటే తలకు తీవ్ర గాయం కాకుండా ప్రాణాపాయం నుంచి బయటపడే అవకాశం ఉండేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమ కుటుంబంలోనూ రోడ్డు ప్రమాదం చోటుచేసుకుందని, మా ఆయన కూడా రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందారని సత్యవతి రాథోడ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి విషాద ఘటనలు మరెవరి కుటుంబాల్లోనూ జరగకూడదనే ఉద్దేశంతో ప్రతి ఒక్కరూ రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా హెల్మెట్ ధరించి ప్రయాణించాలని, తమ ప్రాణాలను, కుటుంబాల భవిష్యత్తును కాపాడుకోవాలని ఆమె సూచించారు.
"అందరికీ కాకపోయినా కొందరు జర్నలిస్టు మిత్రులకైనా నా వంతుగా ఈ చిన్న కానుక అందిస్తున్నాను. ప్రజల కోసం నిరంతరం కష్టపడుతూ వార్తలను సేకరిస్తూ, ప్రజలకు, అధికారులకు, రాజకీయ నాయకులకు అందుబాటులో ఉంటూ విధులు నిర్వహిస్తున్న జర్నలిస్టు సోదరులందరికీ రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు. మీ క్షేమాన్ని కోరుకుంటూ ఈ హెల్మెట్‌ను చిరుకానుకగా అందిస్తున్నాను" అని సత్యవతి రాథోడ్ తెలిపారు.
జర్నలిస్టుల భద్రతతో పాటు ప్రజల ప్రాణ రక్షణకు హెల్మెట్ వినియోగం ఎంతో కీలకమని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా హెల్మెట్ ధరించి ప్రయాణించాలని ఆమె పిలుపునిచ్చారు.

# ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు కు రాఖీలు కట్టిన మహిళా నేతలు...





పర్వతగిరి. నిజం న్యూస్
హన్మకొండ సుబేదారిలోని వర్ధన్నపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం రాఖీ పౌర్ణమి సంబరాలు జరిగాయి. వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు కు పలువురు మహిళా నాయకులు రాఖీలు కట్టారు.నియోజకర్గవం నుండి వివిధ ప్రాంతాలు నుంచి తరలివచ్చిన మహిళా నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే గారికి రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. దీంతో పార్టీ కార్యాలయంలో సందడి నెలకొంది.రాఖీ పౌర్ణమి సందర్భంగా తరలివచ్చిన పార్టీ మహిళా నేతలు ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు కి రాఖీలు కట్టి స్వీట్లు కూడా తినిపించి తమ అభిమానాన్ని చాటుకున్నారు.తనకు ఆప్యాయంగా రాఖీలు కట్టిన మహిళలకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు.వారికి బహుమతిగా చీరలను అందజేశారు. వారితో కాసేపు ఆత్మీయంగా మాట్లాడి, కుటుంబ సభ్యుల క్షేమ సమాచారాన్ని కూడా అడిగి తెలుసుకున్నారు.నియోజకవర్గంలోని ప్రతి అక్కాచెల్లెమ్మ ఆనందంగా, సురక్షితంగా ఉండాలని, వారి కుటుంబాల్లో సుఖసంతోషాలు వెల్లివిరియాలని ఎమ్మెల్యే కె. ఆర్.నాగరాజు ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

# చాంపియన్ ను అభినందించిన ఎమ్మెల్యే



రామగుండం ఆగస్టు 28, (నిజం న్యూస్)ఇటీవల జరిగిన ప్రపంచ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ మహిళల డబుల్స్ విభాగంలో..కాంస్య పతకం సాధించిన పుల్లెల గాయత్రి గోపీచంద్-త్రిసా జాలీ జోడీని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అభినందించారు.ప్రముఖ బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపీచంద్ తో కలిసి,వారు ఎమ్మెల్యేను కలిశారు.ఈ సందర్భంగా..మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు,ఎమ్మెల్యే లు, బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పీవీవీ లక్ష్మి పాల్గొన్నారు.

# జర్నలిస్టు అవార్డుల పేర్లు మార్చిన ఏపీ ప్రభుత్వం..

ఆంధ్రప్రదేశ్‌లో జర్నలిస్టులకు అందించే పలు పురస్కారాల పేర్లను రాష్ట్ర ప్రభుత్వం మారుస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. గతంలో నిర్ణయించిన కొన్ని అవార్డుల పేర్లపై వచ్చిన అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకున్న ప్రభుత్వం, ఆ మేరకు నిన్న అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మార్పుల ద్వారా పలువురు ప్రముఖుల పేర్లను ఈ పురస్కారాలకు జత చేసింది.ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం సవరించిన అవార్డుల వివరాలు ఇలా ఉన్నాయి: బి. నాగేశ్వరరావు ఉత్తమ జర్నలిస్టు అవార్డు పేరును "కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు ఉత్తమ జర్నలిస్టు అవార్డు"గా మార్చారు. ఎం.ఏ. రహీమ్ ఉత్తమ ఫొటోగ్రాఫర్ అవార్డు స్థానంలో "కొక్కు అహోబలరావు ఉత్తమ ఫొటో జర్నలిస్టు అవార్డు" అని పేరు మార్పు చేశారు. ఖాసా సుబ్బారావు, ఎం. నర్సింగరావు, షోయబుల్లా ఖాన్ ఉత్తమ గ్రామీణ జర్నలిస్టు అవార్డుల పేర్లను "ఖాసా సుబ్బారావు, ముట్నూరి కృష్ణారావు, మద్దుకూరి చంద్రశేఖరరావు ఉత్తమ గ్రామీణ జర్నలిస్టు అవార్డులు"గా సవరించారు.ఉత్తమ మహిళా జర్నలిస్టు అవార్డుకు ప్రముఖ సంఘ సంస్కర్త "సావిత్రిబాయి ఫూలే ఉత్తమ మహిళా జర్నలిస్టు అవార్డు"గా నామకరణం చేశారు. ఉత్తమ ఉర్దూ జర్నలిస్టు అవార్డు పేరును "అబ్దుల్ కలాం ఆజాద్ ఉత్తమ ఉర్దూ జర్నలిస్టు అవార్డు"గా మారుస్తున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. తాజా ఉత్తర్వుల నేపథ్యంలో ఇకపై ఈ నూతన పేర్లతోనే పురస్కారాలను ప్రదానం చేయనున్నారు.

# నేటి ఉచిత విద్యుత్ బషీర్బాగ్ అమరుల త్యాగమే.




మహబూబాబాద్ తొర్రూరు ఆగస్టు 28(నిజం చెపుతాం)తెలంగాణ రాష్ట్రంలో పేద సామాన్య మధ్యతరగతి ప్రజానీకానికి అందుతున్న ఉచిత విద్యుత్ నాటి బషీర్ బాగ్ అమరవీరుల త్యాగ ఫలితమేనని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. బషీర్బాగ్ విద్యుత్ అమరవీరుల 26వ వర్ధంతి సందర్భంగా నేడు తొర్రూరులోని బస్టాండ్ వద్ద విష్ణువర్ధన్,రామకృష్ణ, బాలస్వామి లకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రవి మాట్లాడుతూ ప్రపంచ బ్యాంకు అనుకూల సంస్కరణలు అమలు చేస్తున్న నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలు మూడు నెలలు దశలవారీగా దీర్ఘకాలిక మిలిటెంట్ పోరాటాలు నిర్వహించారని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రజల మనోభావాలను కాదని పెట్టుబడిదారుల అనుకూల సంస్కరణలు అమలు చేసిన నాటి ప్రభుత్వం పై తెలుగు ప్రజలు చారిత్రాత్మక పోరాటం నడిపారని అన్నారు. నేడు రాష్ట్రంలోని కాంగ్రెస్ కేంద్రంలోని బిజెపి సామ్రాజ్యవాద, గుత్త పెట్టుబడిదారులకు అనుకూల విధానాలను ప్రజలపై రుద్దుతున్నారని అన్నారు. ఎంతో ఘనమైన పోరాట చరిత్ర గలిగిన ప్రజలు మొరోసారి ఉద్యమించటానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు.పాలకవర్గాలు దీనిని గమనించి తగు పద్ధతిలో ప్రజా అనుకూల పరిపాలన చేయాలని కోరారు. నాడు చార్జీల తగ్గింపు పోరాటం తర్వాత 25 సంవత్సరాలుగా కరెంటు చార్జీలు పెంచడానికి ప్రభుత్వాలు జంకుతున్న విషయాన్ని దృష్టికి తెచ్చారు. నేడు విద్య, వైద్య,ఉద్యోగం, ఉపాధి హక్కులకై ఢిల్లీలో జెంజీ పోరాటాలు, రైతాంగం నల్ల చట్టాలకు వ్యతిరేకంగా 13 నెలల ఆందోళన లేబర్ కోడ్స్ కి వ్యతిరేకంగా కార్మిక హక్కుల పోరాటాలు ఉవ్వెత్తున ఎగసిపడుతున్నాయని అన్నారు. హైదరాబాద్ బషీర్బాగ్ వద్ద 50 వేల మంది ప్రజలపై 2020లో జరిపిన అమానుష కాల్పుల్లో విష్ణువర్ధన్ రామకృష్ణ బాలస్వామి లతోపాటు వేలాదిమంది తీవ్ర గాయాల పాలై అష్ట కష్టాలు అనుభవించిన నేటికీ ఆ పోరాట స్ఫూర్తి తగ్గలేదని రవి అన్నారు. సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్ తొర్రూరు డివిజన్ కార్యదర్శి ముందంపల్లి వీరన్న మాట్లాడుతూ ఉచిత కరెంటు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ రైతాంగానికి 24 గంటల కరెంటు ఇవ్వడం లేదని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు కోసం ఉద్యమించాలని కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో మల్లికంటి వెంకన్న పుల్లయ్య బాలు ప్రసాద్ వెంకన్న మహేందర్ మురళి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యంగా ఉండాలంటే మందులను మింగడమే కాదు, పోషకాహారం తీసుకోవడం కూడా ముఖ్యమే..



ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో మందులతోపాటు ఆహారం కూడా కీలక పాత్ర పోషిస్తుంది. ముఖ్యంగా కూరగాయల్లో ఉండే విటమిన్లు, ఖనిజాలు, యాంటీ ఆక్సిడెంట్లు శరీరానికి అవసరమైన పోషకాలను అందించి అనేక ఆరోగ్య సమస్యల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. కొన్ని కూరగాయలను క్రమం తప్పకుండా ఆహారంలో చేర్చుకోవడం వల్ల కాలేయ ఆరోగ్యం, రక్తపోటు, రక్తంలో చక్కెర స్థాయిలు, జీర్ణక్రియ, రోగనిరోధక శక్తి వంటి అంశాలకు మేలు జరుగుతుందని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. కాలేయంలో కొవ్వు పేరుకుపోయే ఫ్యాటీ లివర్ సమస్య ఉన్నవారు కాలీఫ్లవర్‌ను ఆహారంలో చేర్చుకోవచ్చు. ఇందులో ఉండే ఇండోల్స్, గ్లూకోసినోలేట్స్ వంటి సమ్మేళనాలు కాలేయం సహజంగా వ్యర్థాలను తొలగించడంలో తోడ్పడి, కొవ్వు పేరుకుపోవడాన్ని తగ్గించడంలో సహాయపడతాయి.

### బీట్‌రూట్, కాకరకాయ, పాలకూర..

రక్తపోటు ఉన్నవారికి బీట్‌రూట్ ప్రయోజనకరంగా ఉంటుంది. ఇందులో ఉండే సహజ నైట్రేట్లు శరీరంలో నైట్రిక్ ఆక్సైడ్‌గా మారి రక్తనాళాలను విస్తరించడంలో సహాయపడతాయి. దీంతో రక్తప్రసరణ మెరుగుపడి రక్తపోటు నియంత్రణకు తోడ్పడుతుంది. రక్తంలో చక్కెర స్థాయిలు ఎక్కువగా ఉన్నవారు కాకరకాయను ఆహారంలో చేర్చుకోవడం మంచిది. ఇందులో ఉండే పోలీపెప్టైడ్–పీ, కారంటిన్ వంటి సమ్మేళనాలు సహజ ఇన్సులిన్ మాదిరిగా పనిచేసి గ్లూకోజ్ నియంత్రణకు దోహదపడతాయని నిపుణులు చెబుతున్నారు. శరీరంలో ఐరన్ లోపం ఉన్నవారికి పాలకూర మంచి ఎంపిక. ఇందులో ఐరన్‌తోపాటు ఫోలేట్ కూడా సమృద్ధిగా ఉంటుంది. ఇవి ఎర్ర రక్తకణాల ఉత్పత్తికి అవసరం. పాలకూరతోపాటు నిమ్మరసం వంటి విటమిన్ సి అధికంగా ఉండే పదార్థాలను తీసుకుంటే ఐరన్ శోషణ మరింత మెరుగుపడుతుంది.

### ముల్లంగి, క్యారెట్..

జీర్ణక్రియ సమస్యలు ఉన్నవారికి ముల్లంగి ఉపయోగపడుతుంది. ఇందులో ఉండే పీచుపదార్థం మలబద్ధకాన్ని తగ్గించి పేగుల పనితీరును మెరుగుపరుస్తుంది. అలాగే పిత్తరసం విడుదలను ప్రోత్సహించడం ద్వారా కొవ్వు జీర్ణక్రియకు కూడా సహాయపడుతుంది. కంటి ఆరోగ్యానికి క్యారెట్ ఎంతో మేలు చేస్తుంది. ఇందులో ఉండే బీటా కెరోటిన్ శరీరంలో విటమిన్ ఎగా మారి కంటి చూపును కాపాడటంలో, కంటి ఉపరితలాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తుంది. రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్నవారు క్యాప్సికమ్‌ను ఆహారంలో చేర్చుకోవచ్చు. ఇందులో నారింజ కంటే ఎక్కువ విటమిన్ సి ఉంటుంది. ఈ పోషకం తెల్ల రక్తకణాల ఉత్పత్తిని పెంచి ఇన్ఫెక్షన్లతో పోరాడేందుకు శరీరానికి సహాయపడుతుంది.

### తోటకూర, ఉసిరి..

చర్మం కాంతివంతంగా ఉండేందుకు తోటకూర ఉపయోగపడుతుంది. ఇందులో విటమిన్ సి, విటమిన్ ఇ, యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉండటంతో ఆక్సిడేటివ్ ఒత్తిడిని తగ్గించి చర్మానికి సహజమైన మెరుపును అందించడంలో తోడ్పడుతుంది. ఉసిరికాయను పోషకాహార నిపుణులు సూపర్‌ఫుడ్‌గా పేర్కొంటున్నారు. ఇందులో నారింజ రసం కంటే ఎన్నో రెట్లు ఎక్కువ విటమిన్ సి ఉండటంతో రోగనిరోధక శక్తిని పెంచడమే కాకుండా జుట్టు, గుండె ఆరోగ్యం, జీవక్రియకు కూడా మేలు చేస్తుంది. అయితే ఈ కూరగాయలు ఆరోగ్యానికి మేలు చేసినప్పటికీ, ఇవి వైద్య చికిత్సకు ప్రత్యామ్నాయం కావని గుర్తుంచుకోవాలి. ఇప్పటికే ఏదైనా వ్యాధికి చికిత్స పొందుతున్నవారు వైద్యుల సూచనల మేరకు మందులు కొనసాగిస్తూ, సమతుల్య ఆహారంలో భాగంగా ఈ కూరగాయలను చేర్చుకోవడం ఉత్తమమని నిపుణులు తెలియజేస్తున్నారు.

# చపాతీలా, అన్నమా.. రెండింటిలో ఏది ఎక్కువ మేలు చేస్తుంది..?

భారతీయుల రోజువారీ ఆహారంలో చపాతీలా ? అన్నమా ? ఏది ఆరోగ్యానికి మంచిదనే చర్చ ఎప్పుడూ కొనసాగుతూనే ఉంటుంది. చాలామంది అన్నం తింటే బరువు పెరుగుతుందని, చపాతీ మాత్రమే ఆరోగ్యకరమని భావిస్తారు. అయితే పోషకాహార నిపుణులు మాత్రం ఈ అభిప్రాయం పూర్తిగా నిజం కాదని చెబుతున్నారు. ఏది మంచిదనేది కేవలం కేలరీలపై కాకుండా వ్యక్తి ఆరోగ్యం, జీవనశైలి, తీసుకునే మొత్తం ఆహారంపై ఆధారపడి ఉంటుందని వివరిస్తున్నారు. నిపుణుల అభిప్రాయం ప్రకారం చపాతీ, అన్నం రెండింటిలో ఏదీ పూర్తిగా మంచిదో లేదా చెడ్డదో చెప్పలేం. సాధారణంగా చపాతీ గోధుమ పిండితో తయారవుతుంది కాబట్టి ఇందులో పీచు పదార్థం, ప్రోటీన్, మెగ్నీషియం, బీ–విటమిన్లు వంటి పోషకాలు ఎక్కువగా ఉంటాయి. మరోవైపు బియ్యంలో పోషక విలువలు దాని రకాన్ని బట్టి మారుతాయి. పాలిష్ చేసిన తెల్ల బియ్యంలో పీచు పదార్థం తక్కువగా ఉండగా, బ్రౌన్ రైస్‌లో గింజ పైపొర అలాగే ఉండటం వల్ల ఎక్కువ పోషకాలు లభిస్తాయి.

### తేడాలేమిటి..?

ఒక మధ్యస్థ పరిమాణంలో ఉండే చపాతీలో సుమారు 70 నుంచి 100 కేలరీలు ఉంటాయి. అదే ఒక కప్పు ఉడికించిన అన్నంలో బియ్యం రకం, వండే విధానాన్ని బట్టి సుమారు 130 నుంచి 200 కేలరీలు ఉంటాయి. అయితే ఒక ఆహారం ఆరోగ్యకరమా కాదా అనేది కేవలం కేలరీల ఆధారంగా నిర్ణయించలేమని నిపుణులు చెబుతున్నారు. అన్నం గురించి ఎక్కువగా వినిపించే విమర్శల్లో గ్లైసెమిక్ ఇండెక్స్ (జీఐ) ఒకటి. ఇది ఆహారం రక్తంలో చక్కెర స్థాయిలని ఎంత వేగంగా పెంచుతుందో తెలియజేస్తుంది. తెల్ల బియ్యానికి సాధారణంగా గోధుమ చపాతీతో పోలిస్తే జీఐ ఎక్కువగా ఉంటుంది. దీంతో రక్తంలో చక్కెర వేగంగా పెరిగే అవకాశం ఉంటుంది. అయితే అన్నాన్ని పప్పు, కూరగాయలు, పెరుగు లేదా ప్రోటీన్ అధికంగా ఉండే ఆహారాలతో కలిపి తింటే గ్లూకోజ్ శోషణ నెమ్మదిగా జరిగి కడుపు ఎక్కువసేపు నిండిన భావన కలుగుతుంది. అలాగే ప్రోటీన్ లేదా పీచు పదార్థం లేకుండా వరుసగా ఎక్కువ చపాతీలు తినడం కూడా ఆరోగ్యకరమైన ఎంపిక కాదని నిపుణులు సూచిస్తున్నారు.


# సింగరేణి లో 24 డిమాండ్ల పై ఒప్పందం చేసుకున్నాం

**మారుపేర్లు,విజిలెన్స్ కేసుల పై కమిటీ ద్వారా పరిష్కారం చేస్తారు**
**అలవెన్సుల పై ఆదాయపు పన్ను ను యాజమాన్యమే చెల్లిస్తుంది**
**సింగరేణి చరిత్ర లో మంచి ఒప్పందం**
**గుర్తింపు సంఘం ఏఐటియుసి నాయకులు వాసిరెడ్డి సీతారామయ్య,కొరిమి రాజ్ కుమార్ లు**




రామగుండం ఆగస్టు 28, (నిజం న్యూస్)
సింగరేణిలో సమ్మె నోటీసు లోని సమస్యల పై 24 డిమాండ్ లపై యాజమాన్యంతో అసిస్టెంట్ లేబర్ కమిషనర్ సమక్షంలో హైదరాబాద్ లో గురు వారం గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ జరిపిన చర్చలు సఫలమయ్యాయని,ఇది చారిత్రాత్మక ఒప్పందం అని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య,ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ లు పేర్కొన్నారు.శుక్రవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన ప్రెస్ మీట్ లో వారు పాల్గొని మాట్లాడుతూ,సింగరేణి లో కార్మికుల పెండింగ్ సమస్యల పై 31డిమాండ్లతో సమ్మె నోటీస్ ఇవ్వగా 24 డిమాండ్లను యాజమా న్యం అంగీకరించిందని, మిగిలిన డిమాండ్లను కూడా త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చిందని వారు పేర్కొన్నారు.గత 13 సంవత్సరాలుగా కార్మికుల సమస్యలు పరిష్కారం కాకపోవడంతో ఏఐటియుసి గుర్తింపు సంఘం గా గెలిచిన తరువాత నిరంతరం యాజమాన్యం తో స్ట్రక్చర్ సమావేశాల్లో చర్చించినప్పటికీ పరిష్కారం కాకపోవడంతో ఏఐటియుసి గుర్తింపు సంఘం ఆధ్వర్యంలో..జూన్ 8 న సమ్మె నోటీసు ఇవ్వడం జరిగిందని వారు పేర్కొన్నారు.సమ్మె నోటీసు పై పలు సార్లు చర్చలు జరిపి 24 డిమాండ్ల పై ఒప్పందం చేసుకోవడం జరిగిందని వారు పేర్కొన్నారు.ముఖ్యంగా అలవెన్సుల పై ఇన్కమ్ టాక్సు యాజమాన్యమే చెల్లించనుందని,సర్వీసులో సహజ మరణం పొందిన కార్మికుడి కుటుంబానికి రూ.20 లక్షల పరిహారం, ప్రతీ నెల మెడికల్ బోర్డు నిర్వహణ,దసరాలోపు లాభాల వాటా చెల్లింపు, బదిలీలకు మూడేళ్ల నిబంధన తొలగింపు, మైనింగ్ స్టాఫ్ కు ఓవర్మెన్ ప్రమో షన్లు, మారుపేర్ల సమస్య పరిష్కారానికి కమిటీ ఏర్పాటు,హైదరాబాదులో సింగరేణి సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి ఏర్పాటు,మెడికల్ అటెండెన్స్ రూల్స్ లో మార్పులు,రిటైర్ కార్మికులకు ఇన్పేషెంట్ గా వైద్య సేవలు,విద్యా సంస్థల్లో సీబీఎస్ఈ సిల బస్ కు సానుకూలత,సకాలంలో సేఫ్టీ మెటీరియల్ పంపిణీ,డిస్మిస్డ్ కార్మికుల సమస్యల పరిష్కారం, మెకానికల్,ఎలక్ట్రికల్,అండర్ గ్రౌండ్ మైనింగ్ సిబ్బందికి సర్ఫేస్లో సూటబుల్ జాబ్, కాంట్రాక్ట్ కార్మికులకు ఈఎస్ఐ వైద్య సదుపాయం,డిపెండెం ట్ ఉద్యోగాల పెండింగ్ సమస్యల పరిష్కారం, ఉద్యోగులు ఈవెనింగ్ కాలేజీలలో చదువుకునేందుకు ఎన్ఓసీ, ఖాళీ పోస్టుల భర్తీ, పెండింగ్లో ఉన్న 149 మంది డిపెండెంట్లకు త్వరలో ఆఫీస్ ఆర్డర్లు తదితర డిమాండ్ల పరిష్కారానికి యాజమాన్యం అంగీకరించిందిని వారు పేర్కొన్నారు.ఈ చర్చల్లో సింగరేణి డైరెక్టర్ (పా) గౌతమ్ పోట్రు,జీఎంలు అజయ్ కుమార్,కిరణ్ కుమార్,రవి, రాజగోపాల్,ప్రభాకర్, ఏఐటీయూసీ గౌరవాధ్యక్షుడు, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు,ఎం.రంగయ్య లు పాల్గొన్నారని వారు పేర్కొన్నారు.ఈ ఒప్పందం వల్ల సింగరేణి కార్మికులకు ఆర్థిక బెనిఫిట్స్ తో పాటు,హక్కులు సాధించి పెట్టడం జరిగిందని, దీనికి సహకరించిన కార్మికుల కు,కార్మిక సంఘాల కు అభినందనలు తెలిపారు.ఏఐటియుసి నిరంతరం కార్మికుల హక్కుల సాధన కోసం,సంస్థ పరిరక్షణ కోసం కృషి చేయడం జరుగుతుందని వారు అన్నారు.ఇంకా ఈ సమావేశంలో..ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శులు మడ్డి ఎల్లా గౌడ్,ముస్కె సమ్మయ్య,కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి,శ్రీరాంపూర్ బ్రాంచి నాయకులు గునిగంటి నర్సింగరావు, నాయకులు పెద్దెల్లి శంకర్,పడాల కనకరాజు,ఎర్రగొల్ల చేరాలు,బూడిద మల్లేష్,కే.దేవయ్య,నూనె కొమురయ్య,ఆఫీస్ కార్యదర్శి తొడుపునూరి రమేశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎముకల ఆరోగ్యం కోసం క్యాల్షియం మాత్రమే కాదు.. ఇవి కూడా దోహదం చేస్తాయి..



ఎముకల ఆరోగ్యం వయసు పెరిగే కొద్దీ మాత్రమే ప్రభావితమవుతుందని చాలామంది భావిస్తారు. అయితే నిపుణుల అభిప్రాయం ప్రకారం రోజువారీ జీవనశైలి, ఆహారపు అలవాట్లు, శారీరక శ్రమ వంటి అంశాలు కూడా ఎముకల బలంపై కీలక ప్రభావం చూపుతాయి. ప్రతిరోజూ పాటించే కొన్ని మంచి అలవాట్లు ఎముకల సాంద్రతను పెంచి, భవిష్యత్తులో ఎముకలు బలహీనపడే ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. విటమిన్ డి శరీరంలో కాల్షియం, ఫాస్ఫరస్ వంటి ఖనిజాల శోషణకు ఎంతో అవసరం. ఈ రెండు ఖనిజాలు ఎముకల నిర్మాణం, దృఢత్వానికి కీలకం. విటమిన్ డి లోపిస్తే రక్తంలో కాల్షియం స్థాయిని నిలబెట్టేందుకు శరీరం ఎముకల్లోని కాల్షియాన్ని ఉపయోగించడం ప్రారంభిస్తుంది. దీంతో కాలక్రమేణా ఎముకలు బలహీనపడే అవకాశం ఉంటుంది. అందువల్ల తగినంత సూర్యరశ్మి పొందడం, అవసరమైనప్పుడు విటమిన్ డి ఉన్న ఆహారం లేదా వైద్యుల సూచన మేరకు సప్లిమెంట్లు తీసుకోవడం మంచిది

### వ్యాయామాలు..

రెసిస్టెన్స్ ట్రైనింగ్ లేదా బరువులతో చేసే వ్యాయామాలు ఎముకలకు అవసరమైన ఒత్తిడిని కలిగించి వాటిని మరింత బలంగా మారేలా ప్రోత్సహిస్తాయి. ఈ తరహా వ్యాయామాలు ముఖ్యంగా నడుము, తుంటి భాగంలోని ఎముకల సాంద్రతను కాపాడటంలో లేదా మెరుగుపరచడంలో ఉపయోగపడతాయని పరిశోధనలు సూచిస్తున్నాయి. ప్రోటీన్ కూడా ఎముకల ఆరోగ్యానికి కీలక పోషకం. ఎముకల నిర్మాణంలో ముఖ్యమైన కొలాజెన్ అనే ప్రోటీన్ అధికంగా ఉంటుంది. అంతేకాకుండా ప్రోటీన్ కండరాల బలాన్ని కాపాడి, ఎముకలపై అవసరమైన శారీరక ఒత్తిడి ఏర్పడేలా చేస్తుంది. అందువల్ల రోజువారీ ఆహారంలో తగినంత ప్రోటీన్ ఉండేలా చూసుకోవడం అవసరం. కాల్షియం ఎముకలకు బలం, దృఢత్వాన్ని ఇచ్చే ప్రధాన ఖనిజం. ఆహారం ద్వారా తగినంత కాల్షియం అందకపోతే శరీరం ఎముకల్లో నిల్వ ఉన్న కాల్షియాన్ని ఉపయోగించుకోవడం ప్రారంభిస్తుంది. ఇది దీర్ఘకాలంలో ఎముకల బలాన్ని తగ్గించే ప్రమాదం కలిగిస్తుంది. అందువల్ల పాలు, పెరుగు, పనీర్, ఆకుకూరలు, నువ్వులు వంటి కాల్షియం అధికంగా ఉండే ఆహారాలను క్రమం తప్పకుండా తీసుకోవాలి.

### చురుగ్గా ఉండాలి..

రోజంతా చురుకుగా ఉండటం కూడా ఎముకల ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకరం. నడక, మెట్లు ఎక్కడం, నిలబడి పనులు చేయడం, ఇంటి సరుకులు మోయడం వంటి సాధారణ బరువు మోయించే కార్యకలాపాలు ఎముకలపై సహజ ఒత్తిడిని కలిగించి వాటి సాంద్రతను నిలబెట్టడంలో సహాయపడతాయి. అలాగే ఇవి శరీర సమతుల్యతను, కండరాల బలాన్ని పెంచి పడిపోవడం వల్ల ఎముకలు విరిగే ప్రమాదాన్ని కూడా తగ్గిస్తాయి. ఎముకలు బలంగా ఉండాలంటే కేవలం కాల్షియం ట్యాబ్లెట్లను తీసుకోవడం మాత్రమే సరిపోదు. తగినంత విటమిన్ డి, కాల్షియం, ప్రోటీన్ ఉన్న ఆహారం, రెసిస్టెన్స్ వ్యాయామాలు, రోజువారీ శారీరక చురుకుదనం వంటి అలవాట్లను పాటిస్తే ఎముకల ఆరోగ్యాన్ని దీర్ఘకాలం పాటు కాపాడుకోవచ్చని నిపుణులు సూచిస్తున్నారు.

# పానిక్ అటాక్, గుండె పోటు.. రెండింటికీ లక్షణాలు ఒకే విధంగా ఉంటాయా.. ఏం చేయాలి..?

ఆందోళన, ఒత్తిడి పెరిగిన సమయంలో ఛాతిలో నొప్పి, చెమటలు పట్టడం, గుండె వేగంగా కొట్టుకోవడం, చేతులు మొద్దుబారినట్లు అనిపించడం వంటి లక్షణాలు కనిపిస్తే చాలామంది గుండెపోటు వచ్చిందేమోనని భయపడతారు. అయితే ఇలాంటి లక్షణాలు పానిక్ అటాక్ సమయంలో కూడా కనిపిస్తాయి. దీంతో పానిక్ అటాక్ వల్ల నిజంగానే గుండెపోటు వస్తుందా అనే సందేహం చాలా మందిలో ఉంటుంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఆరోగ్యంగా ఉన్న వ్యక్తుల్లో ఒక్కసారి వచ్చే పానిక్ అటాక్ వల్ల నేరుగా గుండెపోటు వచ్చే అవకాశం చాలా తక్కువ. పానిక్ అటాక్, గుండెపోటు రెండింటిలోనూ ఛాతి నొప్పి, చెమటలు పట్టడం, చేతుల్లో తిమ్మిరి లేదా మొద్దుబారిన భావన, గుండె వేగంగా కొట్టుకోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. అందుకే ఈ రెండు పరిస్థితులను చాలామంది వేరు చేయలేకపోతారు. ఛాతి నొప్పితో అత్యవసర విభాగానికి వెళ్లే వారిలో ఇలాంటి సందేహాలు తరచూ వస్తుంటాయి

### కారణాలు భిన్నంగానే..

అయితే ఈ రెండు సమస్యలకు కారణాలు పూర్తిగా భిన్నంగా ఉంటాయి. గుండెపోటు సాధారణంగా గుండెకు రక్తాన్ని సరఫరా చేసే కరోనరీ ధమనుల్లో అడ్డంకి ఏర్పడడం వల్ల వస్తుంది. కానీ పానిక్ అటాక్ సమయంలో శరీరంలో ఒత్తిడి హార్మోన్లు ఒక్కసారిగా అధికంగా విడుదల కావడం వల్ల ఈ లక్షణాలు కనిపిస్తాయి. అందువల్ల లక్షణాలు ఒకేలా ఉన్నప్పటికీ, వాటి వెనుక ఉన్న కారణాలు వేర్వేరుగా ఉంటాయి. ఒక్కసారి వచ్చే పానిక్ అటాక్ వల్ల ఆరోగ్యకరమైన గుండెకు సాధారణంగా పెద్ద ప్రమాదం ఉండదు. అయితే తరచూ పానిక్ అటాక్‌లు రావడం, దీర్ఘకాలిక ఆందోళన, మానసిక ఒత్తిడి కొనసాగడం వల్ల కాలక్రమేణా గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదం పెరిగే అవకాశం ఉంటుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికే గుండె జబ్బులు ఉన్నవారిలో ఈ ప్రభావం మరింత ఎక్కువగా ఉంటుంది.

### దీర్ఘకాల ఒత్తిడి ఉంటే..

దీర్ఘకాలం కొనసాగే ఒత్తిడి, ఆందోళన గుండెపై అదనపు భారం మోపి హృదయ ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయి.

నిజం చెపుతాం
NIJAM CHEPUTHAM
శనివారం
29-08-2026


# సన్నీ లియోన్ పై నమోదైన కేసును కొట్టేసిన కోర్టు

బాలీవుడ్ నటి సన్నీ లియోన్, ఆమె భర్త డేనియల్ వెబర్‌లకు ముంబై సెషన్స్ కోర్టులో భారీ ఊరట లభించింది. వారిపై నమోదైన చీటింగ్, క్రిమినల్, నమ్మకద్రోహం కేసును కోర్టు కొట్టివేసింది. ఒక తెలుగు సినిమా ఆఫర్ విషయంలో రూ. 1.75 కోట్ల లావాదేవీకి సంబంధించి, తనకు రావలసిన రూ. 70 లక్షలకు పైగా కమీషన్ బకాయిలు చెల్లించకుండా మోసం చేశారంటూ టాలెంట్ కోఆర్డినేటర్ ఓం ప్రకాశ్ జైన్ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం ఈ కీలక తీర్పును వెలువరించింది.గతంలో ఇదే అంశంపై జైన్ మేజిస్ట్రేట్ కోర్టును ఆశ్రయించగా... 2024 అక్టోబర్‌లో ఆ ఫిర్యాదును మేజిస్ట్రేట్ కోర్టు తిరస్కరించింది. దానిని సవాలు చేస్తూ ఆయన దిండోషి అదనపు సెషన్స్ కోర్టులో రివిజన్ పిటిషన్ దాఖలు చేశారు. అయితే, కేసు విచారణలో భాగంగా పన్ను ఇన్వాయిస్‌లు, ఇతర పత్రాలను పరిశీలించిన అదనపు సెషన్స్ జడ్జి పి.ఏ. సానే.. ఈ వ్యవహారం కేవలం రెండు పక్షాల మధ్య జరిగిన వాణిజ్య లావాదేవీల ఒప్పందానికి సంబంధించినది మాత్రమేనని స్పష్టం చేశారు.ఒప్పందం ప్రకారం చెల్లింపులు జరగకపోవడం లేదా ఆర్థిక వివాదాలు తలెత్తడం వ్యాపారపరమైన ఉల్లంఘన మాత్రమే అవుతుందని, దానికి క్రిమినల్ నేరం (మోసం లేదా నమ్మకద్రోహం) రంగు పులమలేమని న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. మొదటి నుంచే మోసం చేసే దురుద్దేశం ఉన్నట్లు ప్రాథమిక ఆధారాలు ఉంటేనే దానిని క్రిమినల్ కేసుగా పరిగణించవచ్చని పేర్కొంటూ ఓం ప్రకాశ్ జైన్ పిటిషన్‌ను కొట్టేస్తూ సన్నీ లియోన్ దంపతులను నిర్దోషులుగా పేర్కొన్నారు.




# కీలక ఘట్టంలో లెగసీ



మాస్ కా దాస్ విశ్వక్ సేన్ కథానాయకుడిగా, దర్శకుడు సాయి కిరణ్ దైదా దర్శకత్వంలో తెరకెక్కుతున్న పొలిటికల్ యాక్షన్ డ్రామా 'లెగసీ'. ఈ చిత్రాన్ని కలాహీ మీడియా పతాకంపై యశ్వంత్ దగ్గుమాటి, సాయికిరణ్‌రెడ్డి దైదా నిర్మిస్తున్నారు. అధికారం, కుటుంబం, ప్రేమ, ద్రోహం నేపథ్యంలో రూపొందుతున్న ఈ ఇంటెన్స్ పొలిటికల్ యాక్షన్ డ్రామా ఇది. ఈ చిత్రంలో ఏక్తా రాథోడ్ కథానాయికగా నటిస్తుండగా, ప్రముఖ నటుడు కేకే మేనన్ అత్యంత శక్తిమంతమైన ప్రతినాయకుడి పాత్రను పోషిస్తున్నారు.మురళీమోహన్, రావు రమేశ్, సచిన్ ఖేడేకర్, ఖుషీ రవి, కల్యాణి నటరాజన్, రాజీవ్ కనకాల, అనీష్ కురువిల్లా, కలెక్టర్ శ్రీనివాస్, రవి కాలే, అమిత్ తివారీ కీలక పాత్రల్లో కనిపించను న్నారు. ఈ మూవీ షూటింగ్ ప్రస్తుతం తుది దశకు చేరుకుంది. శుక్రవారం నుంచి చిత్తూరు జిల్లా మదనపల్లె, పరిసర ప్రాంతాల్లో నెల రోజుల పాటు కీలక చిత్రీకరణ జరగనుంది. ప్రధాన తారాగణం పాల్గొనే ఈ షెడ్యూల్లో కథకు కీలకమైన సన్నివేశాలతోపాటు భారీ యాక్షన్ ఎపిసోడ్స్, పాటలను చిత్రీకరించ నున్నారు.

# తన బలహీనతనే బలంగా మార్చుకునే గాంధారి



హీరోయిన్ తాప్సీ పన్ను నటించిన తాజాచిత్రం 'గాంధారి'. దేవాశిష్ మఖిజా దర్శకత్వంలో కనికా థిల్లాన్ రచన, నిర్మాణంలో రూపొందిన హై-వోల్టేజ్ యాక్షన్ క్రైమ్-థ్రిల్లర్ చిత్రమిది. కథా పిక్చర్స్ బ్యానర్ సమర్పణలో రూపొందుతున్న ఈ సినిమాలో తాప్సీ పన్నుతోపాటు ఇష్వాక్ సింగ్, స్వస్తిక ముఖర్జీ, ఛాయా కదం, జతిన్ సర్నా, మీతా వశిష్ట్ కీలక పాత్రలు పోషించారు. ఒక తల్లి, అదృశ్యమైన ఆమె కుమార్తె చుట్టూ తిరిగే కథతో రూపుదిద్దుకున్న ఈ మూవీ ట్రైలర్ విడుదలైంది.ట్రైలర్ తాప్సీ పోషించిన దృష్టి లోపం ఉన్న పాత్రతో మొదలైందీ ట్రైలర్. తన చిన్న కూతురు రైలులో అపహరణకు గురి కావడం.. తన శారీరక పరిమితులు, ప్రతికూల పరిస్థితులు ఉన్నప్పటికీ, ఆ తల్లి తన బిడ్డను చేరుకోవడానికి ప్రయత్నిస్తూ, తన బలహీనతను బలంగా మార్చుకోవడం వంటి అంశాలతో ఆసక్తికరంగా ఉందీ ట్రైలర్.

# బన్నీ, చెర్రీలకు అరుదైన గుర్తింపు

టాలీవుడ్)కు చెందిన స్టార్ హీరోలు(అల్లు అర్జున్ రామ్‌చరణ్ జాతీయ స్థాయిలో సత్తాచాటారు. భారతదేశంలోని టాప్ 100 ప్రముఖ సెలబ్రిటీలతో 'ఫోర్బ్స్ ఇండియా'(ఖీశీతీఎవం ×అంఱు) రూపొందించిన ప్రతిష్టాత్మకమైన 'షో స్టాపర్స్ 2026' జాబితాలో వీరిద్దరూ చోటు దక్కించుకున్నారు. దేశవ్యాప్తంగా వినోదం, క్రీడలు, పాపులర్ కల్చర్‌కు చెందిన 100 మంది సెలబ్రిటీలతో రూపొందించిన ఈ జాబితాలో తెలుగు చిత్రపరిశ్రమ నుంచి వీరిద్దరే ఉండడం విశేషం.అంతేకాదు, తాజా 'షో స్టాపర్స్ 2026' ఎడిషన్ కవర్‌పై ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తనదైన స్టైల్లో మెరిశారు. 'పుష్ప' ఫ్రాంచైజీతో ఇప్పటికే పాన్ ఇండియా స్థాయిలో ఉన్న అల్లు అర్జున్ క్రేజ్.. ఇప్పుడు 'ఫోర్బ్స్ ఇండియా' కవర్ పేజీ రూపంలో తెలుగు రాష్ట్రాలకే పరిమితమైన స్టార్ ఇమేజ్ నుంచి జాతీయ స్థాయి స్టార్‌గా ఎదిగారు. మరోవైపు గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ కూడా తాజా షోస్టాపర్స్ జాబితాలో స్థానం సంపాదించారు.'ఆర్ఆర్ఆర్' సినిమాతో అంతర్జాతీయంగా గుర్తింపు తెచ్చుకున్న రామ్‌చరణ్.. తెలుగు సినిమాకు ప్రపంచవ్యాప్తంగా వచ్చిన క్రేజ్‌లో కీలక పాత్ర పోషించారు.



# కృతి సనన్ యాడ్ రగడ..



బాలీవుడ్ స్టార్ హీరోయిన్ కృతి సనన్ నటించిన ఒక రక్షా బంధన్ వాణిజ్య ప్రకటన (యాడ్) తీవ్ర వివాదానికి దారితీసిన సంగతి తెలిసిందే. ఆ యాడ్‌లో కృతి ధరించిన దుస్తులు భారతీయ సంస్కృతి, రాఖీ పండుగ పవిత్రతకు విరుద్ధంగా ఉన్నాయంటూ పలువురు నెటిజన్లు ఆమెపై తీవ్రస్థాయిలో ట్రోలింగ్ మొదలుపెట్టారు.ఈ వ్యవహారంపై ప్రముఖ గాయని చిన్మయి స్పందిస్తూ సోషల్ మీడియా వేదికగా ఘాటు వ్యాఖ్యలు చేశారు. కృతి సనన్‌ను విమర్శిస్తున్న వారి వైఖరిని ఎండగడుతూనే... అత్యాచారం కేసులో శిక్ష అనుభవిస్తున్న డేరా సచ్చా సౌధా అధినేత గుర్మీత్ రామ్ రహీమ్ సింగ్‌కు పదేపదే పెరోల్ లభిస్తున్న అంశాన్ని ఆమె ఈ సందర్భంగా ప్రస్తావించారు.ఒక మహిళ వేసుకున్న దుస్తులను, ఒక ప్రకటనను 'సంస్కృతి' పేరుతో తప్పుపట్టే సమాజం... తీవ్రమైన నేరాలకు పాల్పడిన వ్యక్తికి వరుసగా పెరోల్‌లు లభిస్తుంటే ఎందుకు మౌనంగా ఉందో చెప్పాలని చిన్మయి ప్రశ్నించారు. మహిళల బట్టలపై నీతులు చెప్పే జనాలు, ఇలాంటి తీవ్ర నేరస్థుల విషయంలో మాత్రం ద్వంద్వ ప్రమాణాలు పాటించడం ఏ రకమైన న్యాయమని నిలదీశారు.చిన్మయి చేసిన ఈ కామెంట్స్‌తో సోషల్ మీడియాలో సరికొత్త చర్చ మొదలైంది. ఆమె లేవనెత్తిన సామాజిక కోణాన్ని, నిలదీతను పలువురు సమర్థిస్తుండగా... రాఖీ యాడ్ వివాదాన్ని నేరస్థుడి పెరోల్ అంశంతో ముడిపెట్టడం సరికాదని మరికొందరు అభిప్రాయపడుతున్నారు. మొత్తం మీద కృతి సనన్ రాఖీ యాడ్, దానిపై చిన్మయి స్పందించిన తీరు ప్రస్తుతం నెట్టింట హాట్ టాపిక్‌గా మారింది.


# రకుల్ నోట శూర్పణఖ కథ..

**'రామాయణ'లో శూర్పణఖగా రకుల్**

**పాత్రలోని అనేక కోణాలు ఆకర్షించాయని చెప్పిన హీరోయిన్**

**స్క్రిప్ట్ ద్వారా శూర్పణఖ గురించి తెలియని విషయాలు తెలిసాయని చెప్పిన వైనం**

**ముక్కు కోసిన ఘటనకు ముందు, తర్వాత జీవితం చూపిస్తారని వెల్లడి**



రామాయణంలో శూర్పణఖ అంటే చాలామందికి వెంటనే గుర్తుకొచ్చేది ప్రతినాయకురాలి పాత్రే. కానీ, 'రామాయణ' చిత్రంలో తాను పోషిస్తున్న శూర్పణఖ పాత్రలో అంతకుమించిన కోణాలున్నాయని నటి రకుల్ ప్రీత్ సింగ్ చెప్పింది. ఆ పాత్రలోని అనేక అంశాలు తనను ఈ సినిమా వైపు ఆకర్షించాయని తెలిపింది.రావణుడి సోదరిగా శూర్పణఖ పాత్రలో రకుల్ కనిపించనుంది. లంకలో అత్యంత అందమైన మహిళల్లో ఆమె ఒకరని చెబుతారని రకుల్ గుర్తుచేసుకుంది. ఆమెకు అహంకారం ఉన్నప్పటికీ.. పాత్రలో చాలా కోణాలున్నాయని చెప్పింది. నటిగా అలాంటి పాత్రలను ఆవిష్కరించడం ఆసక్తికరంగా ఉంటుందని తెలిపింది.స్క్రిప్ట్ చదివే వరకు శూర్పణఖ జీవితం గురించి తనకు తెలియని విషయాలు చాలానే ఉన్నాయని రకుల్ చెప్పింది. లక్ష్మణుడు ఆమె ముక్కు కోసిన ఘటనకు ముందు, తర్వాత జరిగిన పరిణామాలను సినిమాలో కొత్త కోణంలో చూపిస్తున్నట్లు వెల్లడించింది. రాముడిని శూర్పణఖ ఎలా కలుస్తుందన్న విషయాల్లోనూ కొత్త అంశాలు తెలుసుకున్నానని తెలిపింది.రణ్‌బీర్ కపూర్, సాయిపల్లవి, యశ్, సన్నీ డియోల్, రవి దూబే కీలక పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రం భారీ అంచనాల మధ్య తెరకెక్కుతోంది. 'రామాయణ: పార్ట్-1' 2026 నవంబర్ 6న ప్రేక్షకుల ముందుకు రానుంది.